నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం
23 సోమవారం
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# తిరుమల లడ్డూ తయారీలో కల్తీ దుర్మార్గమైన చర్య

- గత పాలకుల హయాంలో కల్తీ లడ్డూలు అయోధ్య రామ జన్మభూమికి పంపారు
- హిందువుల మనోభావాలను దెబ్బతీసిన ఏ ఒక్కరిని వదిలిపెట్టం
- తప్పు చేసినవారిని జగన్ ఏ విధంగా సమర్ధిస్తారు?
- ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- నంబూరు శ్రీ దశావతార వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో దీక్ష మాలధారణ





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** తిరుమల పుణ్యక్షేత్రంలో శ్రీవారికి నైవేద్యంగా సమర్పించే మహాప్రసాదం లడ్డూను కల్తీ చేయడం దుర్మార్గమైన చర్య' అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లడ్డూకు వినియోగించిన నెయ్యిలో బీఫ్ ఫ్యాట్, పంది కొవ్వు, చేప నూనె, సోయా, సన్ ఫ్లవర్ లాంటి ఇతర నూనెలు ఉన్నట్లు ఎన్‌ఏడీబీ సీఏఎల్‌ఎఫ్ ల్యాబ్ నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. వైసీపీ పాలన కాలంలో ఇలాంటి నేతిని వినియోగించి తయారు చేసిన లక్ష లడ్డూలను శతాబ్దాలుగా పోరాటం చేసి సాధించుకున్న రామ జన్మభూమి మందిరానికి తిరుమల తిరుపతి దేవస్థానం పంపి చాలా పెద్ద తప్పు చేసిందని అన్నారు. హిందువులు మహాప్రసాదంగా భావించే లడ్డూకు వినియోగించే నెయ్యిలో జంతువుల కొవ్వు కలపడం నీచమైన చర్య అని, ప్రతి హిందువు, ధర్మాన్ని పాటించే ప్రతీ వ్యక్తి దీన్ని ఖండించి పోరాడాల్సిన అవసరం ఉందని పునరుద్ఘాటించారు. దీనిపై కేబినెట్, అసెంబ్లీలో చర్చించి దోషులను కఠినంగా శిక్షిస్తామని స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో ఉపయోగించిన నెయ్యి కల్తీ జరిగినట్టు నిర్ధారణ అయిన నేపథ్యంలో ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. గుంటూరు జిల్లాలోని నంబూరులో ఉన్న దశావతార వేంకటేశ్వర స్వామి ఆలయానికి ఆదివారం ఉదయం వెళ్లి దీక్ష తీసుకున్నారు. తిరుపతి లడ్డూ ప్రసాదం అపవిత్రమైన నేపథ్యంలో క్షమించమని వెంకటేశ్వర స్వామిని కోరుతూ ఆయన దీక్ష మాలధారణ తీసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ తిరుమలను హిందువులు పరమ పవిత్ర పుణ్యక్షేత్రంగా భావిస్తారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ సంస్కరణల పేరుతో చాలా మార్పులు చేసింది. స్వామివారి పూజా విధానాలను మార్చేశారు. శ్రీవాణి ట్రస్టు పేరుతో రూ.10 వేలు వసూలు చేశారు. ఐదుగురు కుటుంబ సభ్యులు స్వామివారి దర్శనానికి వస్తే రూ.50వేలు వసూలు చేసి బిల్లు మాత్రం రూ. 500 చొప్పునే ఇచ్చారు. నాతోపాటు చాలా మంది రాజకీయ నాయకులు దీనిపై ప్రస్తావించాం. తప్పు జరుగుతుందని వేలెత్తి చూపినా వైసీపీ నాయకులు పట్టించుకున్న పాపాన పోలేదు.

**ఏ మతమైనా మనోభావాలు దెబ్బతినకూడదు..** వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమలలో చాలా అవకతవకలు జరిగాయి. ప్రసాదాల నాణ్యత తగ్గిపోయింది. శ్రీవారి లడ్డూను హిందువులు మహాప్రసాదంగా భావిస్తారు. ఆ మహా ప్రసాదాన్ని కూడా కల్తీ చేశారు. అయితే ఈ స్థాయిలో కల్తీ జరుగుతోందని ఊహించలేదు. దారుణం ఏమిటంటే శతాబ్దాలుగా పోరాటం చేసి సాధించుకున్న రామ జన్మభూమి మందిరానికి ఇదే నెయ్యితో చేసిన లక్ష లడ్డూలు పంపించారు. ఇప్పుడు రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో కూడా ప్రసాదాల నాణ్యతపై చర్చ జరుగుతోంది. గత ప్రభుత్వ పాలన కాలంలో 219 ఆలయాలను అపవిత్రం చేశారు. రథాలు తగలబెట్టారు. రామ తీర్థం ఆలయంలో రాముడి విగ్రహానికి శిరచ్ఛేదం చేస్తే ఆనాడు పోరాడాం. ఏ మతమైనా మనోభావాలు దెబ్బ తినకూడదు. రామతీర్థం ఘటనపై అందరూ బయటకు రావాలని కోరితే చిలకలూరిపేట నుంచి ముస్లిం సోదరులు బయటకు వచ్చి మద్దతు ఇచ్చారు. రాజకీయ లబ్ది కోసం చేస్తున్నామని వైసీపీ మాట్లాడుతోంది. రామ తీర్థం దేవుడి విగ్రహం ధ్వంసం చేసినప్పుడే రోడ్డు మీదకు వచ్చేవాడిని. ఆ రోజు రాజకీయం చేయలేదు. అన్ని మతాలను సమానంగా చూస్తాను కనుకే సంయమనం పాటించాను. రామతీర్థం దోషులను పట్టుకొని శిక్షించాలని కోరితే పట్టుకోలేకపోయారు.

**వైసీపీ తప్పులకు ఫుల్ స్టాప్ పెట్టాలి..** దాడులు జరుగుతున్నప్పుడు చూస్తూ కూర్చుకోడం కూడా తప్పే. ధర్మాన్ని పాడు చేసే హక్కు ఎవరికి లేదు. పగ, ప్రతీకారం తీర్చుకునే ప్రభుత్వం కాదు మాది. వైసీపీకి తప్పులు చేయడం అలవాటు అయింది. దీనికి ఫుల్‌స్టాప్ పెట్టాలి. నెయ్యి కల్తీపై గత టీటీడీ బోర్డు బాధ్యత వహించాలి. ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డి, ఇతర పాలక వర్గంపై విచారణ జరగాలి, తప్పు ఎవరు చేశారో బయటకు తీయాలి. మాది కక్ష సాధింపు ప్రభుత్వం కాదు. అలాగే ఎవరైనా తప్పులు చేస్తే ఉపేక్షించే ప్రభుత్వం కూడా కాదు. టీటీడీ బోర్డు ఉన్నది ధర్మాన్ని పరిరక్షించడానికి మాత్రమే... దర్శనం టిక్కెట్లు మీ వారికి ఇచ్చుకోవడానికో, మీ ఇష్టానికి కాంట్రాక్టులు ఇవ్వడానికో కాదు. టీటీడీ బోర్డులో తప్పులు చేస్తూ, శ్రీవారిని అపవిత్రం చేస్తాం. మీరు మాట్లాడకూడదు అంటే కుదరదు. కచ్చితంగా కోపాలు వస్తాయి. మేము మాట్లాడతాం. గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులను ప్రశ్నిస్తాం, ఖండిస్తాం, చర్యలు తీసుకుంటాం.

**జగన్ ఎలా సమర్ధిస్తారు?..** తప్పులు చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా జగన్ వారిని ఎలా సమర్ధిస్తారు? కోట్ల మంది హిందువులు స్వీకరించే ప్రసాదాన్ని అపవిత్రం చేస్తారా? దోషులకు శిక్ష పడాల్సిందే. చర్చి, మసీదులో ఇలా జరిగితే దేశం అల్లకల్లోలం అయిపోయేది. ప్రపంచం అంతా మాట్లాడేది. గ్లోబల్ న్యూస్ అయ్యేది. అదే హిందువులకు జరిగితే మాట్లాడకూడదా..? సెక్యులర్

మిగతా 3లో..

## సామాజిక ధిక్కార కవి జాషువా



**గుంటూరు మేజర్ న్యూస్:** సామాజిక అధికార కవి జాషువా అని కేంద్ర విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ గరికపాటి గురజాడ పేర్కొన్నారు. మహాకవి గుర్ర%శీ% జాషువా 129వ జయంతి వారోత్సవాల్లో భాగంగా మహాకవి జాషువా కళాపేథం ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలోని అన్నమయ్య కళా వేదికలో జాషువా పద్యానికి పట్టాభిషేకం అంశం పై సభ జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి డొక్కా మాణిక్య వర ప్రసాద్ అధ్యక్షత వహించారు. తొలుత సభాసదులు డాక్టర్ గరికపాటి గురజాడని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ గరికపాటి గురజాడ మాట్లాడుతూ జాషువా పద్యాల్లో నవ రసాలు ఉంటాయని ప్రశంసించారు. మహాకవి గుర్రం జాషువా సున్నితమైన మనస్కుడని అదే ఆయన గొప్ప లక్షణమని తెలిపారు. గుర్రం జాషువా ప్రపంచంలో ప్రతి వస్తువులో భగవంతుడిని చూశాడని తెలిపారు. ఆయన తన కన్న తల్లిని గురించి గొప్పగా కవిత్వీకరించాలని వివరించారు. కన్నతల్లిని ప్రేమించగలిగినవాడే సమాజాన్ని ప్రేమిస్తాడని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది గద్దం ఎలీషా, కవి నాటక ప్రయోక్త దేవరపల్లి ప్రభుదాస్, పినపాటి మోహన్రావు అత్తోట జోసెఫ్, సాహితీ పరిశోధకులు పారా అశోక్, చిట్టిపోతు మస్తానయ్య, జన చైతన్య వేదిక అధ్యక్షులు వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆసుపత్రిలో ప్రైవేటు దోపిడీ

- ల్యాబ్ పరీక్షల్లో లాభసాటి వ్యాపారం
- ఇంకా పోనీ గత ప్రభుత్వ వాసనలు
- ప్రధాన అధికారి పూర్తిగా విఫలం ?
- తీరని సెంట్రల్ ల్యాబ్‌లో సమస్యలు







**గుంటూరు మెడికల్:** రోజు పదివేల మంది వస్తూ పోతూ ఉండే గుంటూరు ప్రభుత్వ సర్వ జనాసుపత్రిలో పేదల నిలువు దోపిడీకి తలుపులు గత కొన్ని ఏళ్లుగా తెరిచారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోలేని నిరుపేదలు అనునిత్యం వేలల్లో రాష్ట్రం నలు మూలల నుండి గుంటూరు ప్రభుత్వ సర్వ జనాసుపత్రి కి వస్తుంటారు. అయితే ల్యాబ్ పరీక్షల కోసం అత్యధికంగా ప్రైవేటు ల్యాబ్స్ కి రాస్తున్న విచిత్ర పరిస్థితి నెలకొంది. ఆసుపత్రిలో చేరిన వారి నుంచి రక్త నమూనాలు ప్రైవేటు వ్యక్తులు సేకరించుకుని వెళ్తున్నారు. ఆ భారం పేదలపై పడుతోంది. ప్రభుత్వాసుపత్రి లో ఉచితంగా జరగాల్సిన పరీక్షలు ప్రైవేటు ల్యాబ్స్ తో కుదుర్చుకున్న వారి అంతర్గత ఒప్పందం వల్ల పేదలు నలిగి పోతున్నారు. ప్రతి రోజూ జరిగే వందల పరీక్షల్లో ఆసుపత్రి వర్గాలు పేదల నుండి వేల రూపాయలు నిలువు దోపిడీ చేస్తున్నారు. ఇదేమిటని అడిగే ధైర్యం చేయలేక పోతున్న పరిస్థితి నెలకొంది. వారి అశక్తతను, బలహీనతను ఆసరా చేసుకుని విచ్చలవిడిగా అక్రమార్కులు చెలరేగి పోతున్నారు. రాష్ట్రంలో అత్యంత పేరు, ప్రతిష్టలు కలిగిన ఒక పెద్ద ఆసుపత్రిలో ఎక్కువ శాతం పరీక్షలు జరగడం లేదంటే నమ్ముతారా? మరో ప్రధాన సమస్య టైఫాయిడ్ కు పరీక్ష చేయించడం లేదంటే అతిశయోక్తి కాదు. రోజుల తరబడి జ్వరంతో బాధపడుతున్న వారు ఆసుపత్రికి వస్తె కేవలం మలేరియా పరీక్ష చేస్తున్నారు. ఒక వేళ మలేరియా నెగిటివ్ రిపోర్ట్ వచ్చినా జ్వరం తగ్గక పోతే డోలో తో పాటు యాంటీబయాటిక్స్ వేస్తున్నట్లు ఇటీవల కొంతమంది బాధితుల ద్వారా తెలిసింది. వాళ్ళు బయటకు వచ్చి రక్త పరీక్ష చేయించుకుంటే టైఫాయిడ్ ముదిరి ప్రమాద స్థితికి చేరినట్లు తెలుస్తోంది. దీని కారణంగా తెల్ల రక్తకణాలు తగ్గిపోయి డెంగీ గా పరిణమిస్తుందని బాధితులు వాపోతున్నారు.

**ప్రభుత్వం మారినా మారని గత ప్రభుత్వ వాసనలు..** గత ప్రభుత్వం హయాంలో నెలకొన్న ఈ దోపిడీ విధానం ప్రభుత్వం మారినా ఆ వాసనలు వదల లేదని విమర్శలు వస్తున్నాయి. ఆసుపత్రిలో చేరిన వారు గత్యంతరం లేక ప్రైవేట్ ల్యాబ్ వర్గాల చేతుల్లో

మిగతా 3లో..

## డాక్టర్ ప్రజ్ఞా చారికి మహానుభావా జాతీయ సాహితీ సేవా పురస్కారం



**తెనాలి మేజర్ న్యూస్:** చిలకలూరిపేట కు చెందిన జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ షిరిడి సాయి నాధుని 189వ జయంతిని పురస్కరించుకుని సాయి మహానుభావా సాహితీ సేవ జాతీయ పురస్కారమును తెనాలి మండలం కొలకలూరు గ్రామానికి చెందిన సాయికి రత్న డాక్టర్ నూతక్కి పూర్ణ ప్రజ్ఞా చారికిఈనెల 28వ తేదీ శనివారం నాడు. చిలకలూరిపేట శ్రీ సాయి టెక్నో స్కూల్ ఆవరణము నందు జాతీయ పురస్కారం ప్రదానం చేయనున్నారు. దశాబ్దాల కాలం నుండి సాహితీ సేవ చేస్తున్న పూర్ణ ప్రజ్ఞాచారిని సంస్థ తరఫున జాతీయ పురస్కారం చేసేందుకు ఎంపిక చేయడం జరిగిందనిసంస్థ చైర్మన్ పూసపాటి బాలాజీప్రజ్ఞచారికి పంపించిన ఆహ్వాన పత్రికను శనివారం నాడు అందుకున్నారు. ఈ సంద ర్భంగా ప్రజ్ఞాచారి మాట్లాడుతూ ఏవ్యక్తి శ్రమ అయినా ఏ రంగంలోనైనా ప్రేమకు తగిన ప్రతి ఫలం తప్పక తగ్గుతుందని నేను అందుకున్న జాతీయ స్థాయి పురస్కారాలే నా కాల్ కి శ్రమకు ప్రతిఫలంగానన్ను వరిస్తున్నాయని, ఇది ఆరవ జాతీయ స్థాయి నేషనల్ అవార్డు అనిఅందుకోవటం చాలా ఆనందంగా ఉంది అన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే కూటమి ఎజెండా:నాదెండ్ల



**తెనాలి మేజర్ న్యూస్ :** అభివృద్ధి, సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశ గానే కూటమి ప్రభుత్వం పని చేస్తుందని,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల మరి యు వినియోగదారుల వ్యవహా రాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహార్ పేర్కొన్నారు.రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం తరుపున చేసిన సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాల గురించి, తెనాలిలోని క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం వెల్లడించారు. గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, తెనాలి నియోజకవర్గం ఆర్గనైజింగ్ సెక్రటరీ పసుపులేటి మురళీకృష్ణ,రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బండారు రవికాంత్, గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు ఇస్మా యిల్ బేగ్, దివ్వెల మధుబాబు, అమ్మిశెట్టి హరిక్రిష్ణ, హరిదాసు గౌరీ శంకర్, మామిడిబత్తుల సుబ్రహ్మణ్యం, దంతాల కిరణ్ కుమార్, జాకీర్ హుస్సేన్, జిడుగు తులసీ,చెట్టుపల్లి శ్రీనివాసరావు,చదలవాడ వేణుమాధవ్,బెల్లపు యశ్వంత్ కుమార్, జెట్టి గుణ, విష్ణుమొలకల శ్రీనివాసరావు,పసుపులేటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, వైసిపి వర్గీకరణకు వ్యతిరేకం: మంద కృష్ణ మాదిగ



**తెనాలి టౌన్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ వర్గీకరణకు వ్యతిరేకంగా నడుస్తుందని, అలాగే, వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి వర్గీకరణ జరగకుండా అడ్డుకునే ప్రధాన శక్తి అని, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ అన్నారు. శనివారం అర్ధరాత్రి, స్తానిక మార్కెట్ యార్డ్ లో జరిగిన, మాదిగల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ లో మాలల ప్రాబల్యం ఉందని, కొప్పుల రాజు, జెడి శీలం, పనపాక లక్ష్మి లు గతంలో వర్గీకరణ అడ్డుకున్నారని, ఇప్పుడు కూడా కాంగ్రెస్ లో మల్లికార్జున ఖర్గే వంటి శక్తులు పనిచేస్తున్నాయని, అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎన్నికల ముందు, ఎన్నికల తర్వాత కూడా, సుప్రీంకోర్టు తీర్పు రాకమునుపే అనేక బహిరంగ సభలో వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చారని, దానిని ఆయన నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఇందుకు మాదిగలంతా సమాయుత్తం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎంఆర్పిఎస్ కి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరదబాధితులకు, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ



**తెనాలి మేజర్ న్యూస్:** భారీ వరదల కారణంగా ఇబ్బంది పడ్డ బాధితులకు,గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం రాయపూడి పెద్దలంకలో రోటరీ క్లబ్ మరియు తాడేపల్లి రోటరీ క్లబ్ తరుపున,పిడిజి అన్నే రత్న ప్రభాకర్ ముఖ్యఅతిథిగా1,50,000 విలువ చేసే నిత్యవసర సరుకుల కిట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జోన్ వన్ క్లబ్ ఇంటర్ రిలేషన్ చైర్మన్ ఈదర వెంకట పూర్ణ చంద్, కన్నెగంటి మురళీకృష్ణ, పావులూరి రాంబాబు, దేవయేజనం మురళీకృష్ణ, కాకుమాను ఉపేంద్ర, కొల్లి రాజేంద్రప్రసాద్, తాడేపల్లి క్లబ్ అధ్యక్షులు రమేష్, ఓబులారెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశం గర్వించదగ్గ మహానటుడు చిరంజీవి

- **గిన్నీస్ బుక్ లో చిరంజీవికి స్థానం దక్కటం తెలుగు ప్రజలందరికీ గర్వకారణం**
- **తన డాన్సులతో పసిపిల్లల నుంచి పండు ముసలి వాళ్ళ వరకు తన్మయుల్ని చేసిన ఏకైక నటుడు చిరంజీవి**
- **చిరంజీవిని వెతుక్కుంటూ వస్తున్న అత్యున్నత పురస్కారాలు**
- **తెలుగుజాతి ఆణిముత్యం చిరంజీవి**
- **రాష్ట్ర చిరంజీవి యువత నాయకులు, జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి**



**గుంటూరు మేజర్ న్యూస్:** భారతదేశ చలనచిత్ర పరిశ్రమలో డాన్సుల విభాగంలో ప్రపంచ రికార్డు సాధించిన తొలి నటుడు పద్మవిభూషణ్, డాక్టర్ చిరంజీవి దేశం గర్వించదగ్గ మహానటుడని రాష్ట్ర చిరంజీవి యువత నాయకులు, జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. డాన్సుల విభాగంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చిరంజీవికి స్థానం దక్కటం పట్ల అయన ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. తన 150 సినిమాల్లో డాన్సులతో పసి పిల్లల దగ్గర నుంచి పండు ముసలి వాళ్ళ వరకు అలరించిన ఒకే ఒక నటుడు చిరంజీవంటూ కొనియాడారు. దక్షిణ భారతదేశంలో చిరంజీవి సాధించిన రికార్డులు, పొందిన అవార్డులు మరే నటుడు సాధించలేదని భవిష్యత్ లో ఎవరూ కూడా సాధించలేరంటూ వ్యాఖ్యానించారు. 3 నంది , 9 ఫిలింఫేర్ అవార్డులతో పాటూ రఘుపతి వెంకయ్య నాయుడు, పద్మభూషణ్, పద్మవిభూషణ్ వంటి దేశం అత్యున్నత పురస్కారాలు చిరంజీవిని వెతుక్కుంటూ వచ్చాయన్నారు. అతి తొందరలోనే భారతరత్న కూడా చిరంజీవిని వరిస్తుదంటూ బాష్యం చెప్పారు. తెలుగుజాతికి దొరికిన ఆణిముత్యం చిరంజీవని ఆయనకు ప్రజల ఆశీస్సులు భగవంతుని ఆశీర్వాదాలు సదా ఉండాలని ఆళ్ళ హరి అభిలాషించారు.

## అథ్లెటిక్స్ లో ఢిల్లీ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు నగర శివారు అమరావతి రోడ్డు లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు సిబిఎస్ఇ క్లస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా చాటినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 14 నుండి 19వ తేదీ వరకు ఏకశిలా అడ్వాన్సుడ్ లెర్నింగ్ స్కూల్ నల్గొండ పాఠశాలలో సీబీఎస్ఈ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. అండర్ 14 విభాగంలో షాట్ పుట్ లో భవన్ బాబు రజిత పతకం, బాలికల విభాగంలో 4%శ%100 మీటర్ల రిలే లో శర్మిష్ట, దేదీప్య, ఆహానా, లావణ్య, జాహ్నవిలు కాంస్య పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులను పాఠశాల ప్రో వైస్ చైర్మన్ చెక్కుపల్లి రమేష్, డైరెక్టర్లు చుక్కపల్లి రాజేష్, చుక్కపల్లి ప్రియాంక, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు. విజేతలైన విద్యార్థులు అక్టోబర్ 6, 7 తేదీల్లో వారణాసిలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని ప్రిన్సిపాల్ తెలిపారు.

## శాస్త్రీయ గాత్ర సంగీత పోటీలు



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్:** స్థానిక లక్ష్మీపురం శ్రీ త్యాగరాజస్వామి కళావేదికపై శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శాస్త్రీయ గాత్ర సంగీత పోటీలు జరిగాయి. ఈ పోటీలు సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగంలో నిర్వహించారు. ఈ పోటీలలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అక్టోబరు 2వ తారీకున జరిగే వాగ్గేయకారుల ఉత్సవాలలో బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. సంగీత విద్వాంసులు ఆర్. ప్రేమ్‌కుమార్, ఎ.భారతీదేవి, బి. సురేష్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. కార్యక్రమాన్ని సంస్థ కార్యదర్శి వల్లూరు కృష్ణకిషోర్, ఉపాధ్యక్షులు గిరిజాశంకర్, సభ్యులు సరయు రాజ్యలక్ష్మి, ఫణితేజ లు పర్యవేక్షించారు.

## జగన్ నివాసం వద్ద బిజెపి యువమోర్చా నిరసన

**గోడలపై కషాయ రంగు జల్లి ఆందోళన**

**తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగంపై తీవ్ర ఆగ్రహం**




**మంగళగిరి, మేజర్ న్యూస్:** దేశంలోనే పేరుగాంచిన తిరుమల తిరుపతి దేవస్థాన ప్రసాదం లడ్డూ తయారీలో క్రొవ్వుతో కూడిన కల్తీ నెయ్యి వినియోగంపై దేశ వ్యాప్తంగా గత జగన్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. మాజీ సిఎం జగన్, టిటిడి మాజీ చైర్మన్ సుబ్బారెడ్డి, టిటిడి మాజీ ఈవో ధర్మరెడ్డి లపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. వారిని ఆరెస్ట్ చేయాలనే నినాదం బలంగా వినిపిస్తుంది. ఆదివారం ఉదయం తాడేపల్లి మాజీ సిఎం జగన్ నివాసం వద్ద బిజెపి యువమోర్చా ఆధ్వర్యంలో నిరసన తెలియచేశారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేవిధంగా వ్యవహరించటంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి కషాయ రంగులను గోడలపై చల్లి తమ ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ హిందువులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బిజెపి యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్టా వంశీ, జనరల్ సెక్రటరీ నవనీత్ కృష్ణారెడ్డి, వనమా నరేంద్ర, మైలా హరికృష్ణ, పంచుమర్తి ప్రసాద్ తదితరులు ఉన్నారు. సమాచారం అందుకున్న తాడేపల్లి పోలీసులు ఆందోళన చేస్తున్న వారిని అదుపులోకి తీసుకుని మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు. వ్యక్తిగత పూచికత్తుపై బిజెపి నాయకులు కార్యకర్తలను విడుదల చేశారు. **తాడేపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన వైసిపి..** వైకాపా కార్యాలయ ప్రతినిధి మూర్తి ఆదివారం సాయంత్రం తాడేపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మాజీ సిఎం నివాసం వద్ద ఆదివారం ఉదయం బిజెపి నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేసి కీటికీ అద్దం పగలు కొట్లారని, ధ్వంసం చేశారని , గోడలకు కషాయ రంగులు కొట్టారని, సెక్యూరిటీపై దాడికి యత్నించారని, ఫిర్యాదులో పేర్కొన్నారు. తాడేపల్లి పోలీసులు విచారణ చేపట్టారు.

## తెలుగు భాషా వికాసానికి పాటుపడిన గురజాడ అప్పారావు

**తెనాలి మేజర్ న్యూస్ :** తెలుగు భాషా వికాసానికి గురజాడ అప్పారావు ఎనలేని కృషి చేసారని,గిడుగు రామ్మూర్తి ఆశయాల జాడ గురజాడ అప్పారావు అని, సరళమైన తెలుగు భాష వికాసానికి పాటుపడిన గిడుగు రామ్మూర్తి ఆశయాల జాడ గురజాడ అప్పారావు అని నేటి తరం విద్యార్థినీ విద్యార్థులకు గురజాడ అప్పారావు ఆదర్శ ప్రాయులని సాయి మంగ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కంకిపాటి రమేష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం సంస్థ కార్యాలయంలో గురజాడ అప్పారావు జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో పలువురు సమస్త సభ్యులు గురజాడ అప్పారావు చిత్రపటం చెంత పువ్వులు ఉంచి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ నవయుగ కవి వైతాళికుడు గురజాడ అప్పారావు సంఘసంస్కర్తగా సమాజంలోని దురాచారాలను రూపుమాపేందుకు రూపొందించిన కన్యాశుల్కం నాటకం ఇప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచి పోయిందన్నారు. దేశభక్తిని చాటే విధంగా ఆయన రూపొందించిన గేయాలు స్ఫూర్తిదాయకమన్నారు. సంస్థ సభ్యులు హకీమ్ జానీ మాట్లాడుతూ గురజాడ అప్పారావు రచనల ప్రాచుర్యాన్ని వివరించారు ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి బి సుధాకర్ , బొల్లి ముంత కృష్ణ, అవధానుల సత్యదేవ్.దేసు సురేష్ బాబు, రత్నాకర్ బి ప్రశాంత్ కాకుమాను కిరణ్ ఉమాశంకర్, బొమ్మ రామకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# తిరుమల లడ్డూ తయారీలో కల్తీ దుర్మార్గమైన చర్య

(మొదటిపేజీ తరువాయి)

వ్యవస్థకు విఘాతం కలుగుతుందా..? హిందువులకు మనోభావాలు ఉండవా..? ఏ మతంపై దాడి జరిగినా ఇలాగే స్పందిస్తాం. గత ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని సూటిగా అడుగుతున్నాను. తిరుమలలో జరిగిన విధంగా ఒక చర్చికి అపవిత్రం జరిగితే ఊరుకుంటావా? ఒక మసీదుకు జరిగితే ఊరుకుంటావా? మరి తిరుమలలో అపవిత్రం జరిగితే ఎందుకు మాట్లాడకూడదు అంటున్నారు? మేము మాట్లాడతాం, మేము హిందూ, ముస్లిం, క్రిస్టియన్ ఏ మతం మీద దాడి జరిగినా మాట్లాడతాం, సనాతన ధర్మంపై దాడి జరిగినా మాట్లాడుతాను. తిరుమల ఘటనలో దోషులకు కఠిన శిక్ష పడాల్సిందే. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి విజ్ఞప్తి చేస్తున్నాను... గత ప్రభుత్వ హయంలో టీటీడీలో జరిగిన అవకతవకలు, అక్రమాలు, అపచారాలపై విచారణ జరగాలి, దోషులను శిక్షించాలి. నిన్న మీడియా ప్రతినిధులు సీబీఐకి ఈ కేసు తీసుకువెళ్తారా అని అడిగారు, క్యాబినెట్ లో చర్చ జరిగే విధంగా చూసి, దీనిపై నిర్ణయం తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా మేము సహకరిస్తాం. తిరుమలలో జరిగిన ఘటన ఇంకెప్పుడు భవిష్యత్తులో జరగకుండా చూసేలా మా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

**కల్తీ జరుగుతుంటే హిందూ అధికారులు ఎందుకు మాట్లాడలేదు?**

తిరుమలో ప్రతి రోజు దాదాపు 15వేల కిలోల నెయ్యి వినియోగిస్తారు. ఒక కిలో నెయ్యి తయారీకి దాదాపు రూ.వెయ్యి ఖర్చువుతుంది. అలాంటిది రూ.360కే వస్తుందని ఒక మధ్యవర్తి చెబితే క్వాలిటీ చెక్ చేయకుండా ఎలా తీసుకుంటారు.? స్వామివారి ప్రసాదంలో కల్తీ జరుగుతుంటే హిందూ అధికారులు, బోర్డు సభ్యులు ఎందుకు మాట్లాడలేదు. వైసీపీ అంటే భయమా? లేక సుబ్బారెడ్డి అంటే భయమా? ఉద్యోగులు మౌనంగా ఉండి మహా అపరాధం చేశారు. ఈ అపరాధంతో నాకు సంబంధం లేకపోయినా ప్రాయశ్చిత్త దీక్ష తీసుకుంటున్నాను"అన్నారు.

**పవన్ కల్యాణ్ కి పూర్ణకుంభ స్వాగతం**

ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టేందుకు నంబూరులోని దశావతార వేంకటేశ్వర స్వామి దేవాలయానికి వచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి, అమ్మవార్లకు పవన్ కళ్యాణ్ పట్టు వస్త్రాలు సమర్పించారు. వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. ఈ దీక్ష 11 రోజులపాటు కొనసాగనుంది. దీక్ష ముగిసిన అనంతరం తిరుమల వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుంటారు. అంతకు ముందు పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ కి పూల వర్షంతో స్వాగతం పలికారు. శాస్త్రీయ నృత్యరీతులతో పలికిన ఈ స్వాగతం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు పిడుగు హరిప్రసాద్ , జనసేన నేతలు కళ్యాణం శివ శ్రీనివాస్, అమ్మిశెట్టి వాసు, బండ్రెడ్డి రామకృష్ణ, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల ఆసుపత్రిలో ప్రైవేటు దోపిడీ

(మొదటిపేజీ తరువాయి)

నిలువు దోపిడీకి గురవుతున్నారు. లాభసాటిగా సాగుతున్న తమ దోపిడీకి అవకాశం లేకుండా పోతోందని నిధులు ఉన్నా సౌకర్యాల ఏర్పాటులో అలక్ష్యం వహిస్తున్నారని చెప్తున్నారు. నూటికి 30 మందికి మాత్రమే ఆసుపత్రిలో సాధారణ పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిసింది.

**కేవలం ఆ రెండు ల్యాబ్ లు మాత్రమే ఎందుకు?...**

ప్రైవేట్ వ్యక్తులు రోగుల నుంచి నమూనాలు సేకరించి బయట ఉన్న ల్యాబ్‌ల్లో పరీక్షలు చేయిస్తూ డబ్బులు తీసుకుని ఫలితాలు అందిస్తున్నారు. కొన్ని ప్రైవేట్ ల్యాబ్‌ల నిర్వాహకులు నేరుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే పోస్టర్లు, బోర్డులు ఏర్పాటు చేస్తుండటం గమనార్హం. గుంటూరు లో ఎన్నో ల్యాబ్ లు ఉండగా ప్రధానం గా రెండు ల్యాబ్ లు మాత్రమే పరీక్షలు చేస్తున్నాయి అంటే అక్కడ ఉన్నవారికి వాటాలు మాత్రం బాగా వెళ్తున్నాయి అనే విషయం అర్థం అవుతుంది అని బాధితులు ఆరోపణలు చేస్తున్నారు ప్రైవేట్ హాస్పిటల్స్ కి వెళ్లే స్తోమత లేక ప్రభుత్వ వైద్యం మీద నమ్మకంతో వస్తున్న రోగులకు అవస్థలు ఎదురవుతున్నాయిఇటీవల ఒక వ్యక్తి ప్రకాశం జిల్లా నుండి వచ్చిన ఒక వ్యక్తి తన కూతురికి బాగాలేదని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం బాగా చేస్తారని వారి చుట్టుపక్కల వారు చెప్తే వచ్చి కూతుర్ని చేర్పించాడు ట్రీట్మెంట్ సంగతి దేవుడెరుగు , కొన్ని పరీక్షలు చేయాలి అవి మా దగ్గర లేవు ప్రైవేటు వారు వస్తారు వచ్చి రక్తం నమూనా సేకరించి మీకు రిపోర్ట్ ఇస్తారు అప్పుడు గాని మేము చెప్పలేము అని అతనికి తెలియజేయగానే రిక్షా నడుపుకునే అతను తన దగ్గర డబ్బులు లేకపోవడంతో తెలిసిన వారి దగ్గర అప్పటికప్పుడు అప్పుచేసి బయట నుంచి వచ్చిన ప్రైవేట్ ల్యాబ్ కి సంబంధించిన వ్యక్తికి డబ్బులు ఇచ్చాడు ఆరోజు సాయంత్రానికి రిపోర్ట్స్ వచ్చాయని నేటి దినపత్రిక సూర్యతో తన ఆవేదన వ్యక్తపరిచాడు ప్రభుత్వ ఆసుపత్రి అంటే ఉచితం కదా కానీ వేలకు వేలు డబ్బులు రక్త పరీక్షలు చేయడానికి మా దగ్గర ఎందుకు వసూలు చేస్తున్నారు? , రక్తం ప్యాకెట్లు బయట కొనుక్కోవాల్సిన పరిస్థితి వచ్చిందని తను తెలియజేశాడు

**ప్రధాన అధికారి పూర్తిగా విఫలం..** గత నాలుగేళ్లుగా సెంట్రల్ ల్యాబ్ లో సమస్యలు ఉన్నా ఇప్పటివరకు దానిపై దృష్టి పెట్టలేదు , పెరుగుతున్న వ్యాధి గ్రస్తులకు సరిపడా రక్త పరీక్షలు ఉచితంగా జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. ఆసుపత్రిలో ఉన్న ల్యాబ్ ని డెవలప్ చేసుకుని పేదల జేబుకి చిల్లు పడకుండా చూడాలని దృష్టిసారించి అదుపు చేయాలని బాధితులు, కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# గుంటూరు నగర పాలకసంస్థ అధికారులు మొద్దు నిద్ర వీడరా..?

**గుంటూరు మేజర్ న్యూస్ :** నగరం లోని 46వ డివిజన్ గోరంట్ల శ్రీను హోటల్ బజార్ లోని 3వ అడ్డ రోడ్డు నందు గృహ నిర్మాణం పనులు కోసం రోడ్డు పై వేసిన మెటీరియల్ ,వారి గృహ నిర్మాణ అనంతరం ఎంతకు తొలగించక పోవడం తో...ఇప్పుడు ప్రజలకు రాక పోకలకు ఇబ్బంది కలుగజేయడం తో పాటు సైడు కాల్వ లో అడ్డు పడి మురుగు నీరు పారక నిల్వ ఉండడం తో దోమలు చేరి ప్రజలు అనారోగ్య పాలు అవుతున్నారని,. ప్రజలు వాపోతున్నారు.. అధికారులకు ఎన్ని సార్లు విన్నపించిన తమ గోడు పట్టించు కునే నాథుడే కరువయ్యాడు అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.... అసలే సదురు బజారు నందు సరైన మురుగుకాల్వ సదుపాయం లేక .... పారిశుధ్య సిబ్బంది మురుగు కాలువలు సరిగా తీయక పోవడంతో...మురుగు పేరుకు పోయి దోమల వలన చిన్నారుల జ్వరాల పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు... అదికారులు ఇప్పటికేనా మొద్దు నిద్ర వీడి వీధి నీ శుభ్ర పరచడానికి ముందుకు రావాలని కోరుతున్నారు..



# ఫిరంగిపురంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



**ఫిరంగిపురం మేజర్ న్యూస్:** ఫిరంగిపురం మండల కేంద్రం లో నియోజకవర్గ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ కూటమిలోని మూడు పార్టీల ప్రతినిధులతో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం బహిరంగ సభ నిర్వహించారు.గడచిన వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం సాధించిన పెన్షన్ల పెంపు జల్ శక్తి నిధులతో ఇంటింటికి పంపు కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించి ప్రభుత్వం అమలుచేస్తున్న కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాలని రానున్న రోజులలో ప్రతిపక్షం అయిన వైఎస్ఆర్సిపి పార్టీ కనుమరుగవుతుందని కేంద్రం నుంచి అందే సహాయ సహకారాల తో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్నట్లు పేద ప్రజలకు స్థలాలు లేని వారికి పట్టణాల్లో రెండు సెంట్లు పల్లెటూర్లలో మూడు సెంట్లు భూమిని ప్రభుత్వం తరఫున ఇస్తామని కరెంటు చార్జీలను తగ్గిస్తామని గత ప్రభుత్వంలో పెన్షన్లు రాని వారికి సామాజిక పెన్షన్ అందజేస్తామని చెప్పారు.ఈకార్యక్రమంలో ఫిరంగిపురం మండల తాసిల్దార్ రాజా రమేష్ ఫిరంగిపురం ఇన్చార్జి ఎండిఓ అన్ని శాఖల అధికారులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కూచిపూడి నాట్య పరీక్షలు

**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** రుద్ర కటాక్షేత్ర వ్యవస్థాపకులు నాట్యాచార్య మాచరాజు రాజేష్ ఆధ్వర్యంలో హిందూస్తాన్ ఆర్ట్స్ అండ్ మ్యూజిక్ సోసైటీ, కలకత్తా వారు కూచిపూడి ద్వివి భాగ వార్షిక పరీక్షలు ఆదివారం జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి దాదాపు 100 మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. నాట్యాచారుడు పూర్ణచంద్రరావు న్యాయ నిర్ణీతగా వ్యవహరించారు. కార్యక్రమంలో బాలానంద కేంద్రం కార్యదర్శి గురు దత్తుతదితరులు పాల్గొన్నారు



# ఎంటిఎంసిలో స్వచ్చతా హి సేవా



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ ఆద్వర్యంలో స్వచ్చతా హి సేవా -2024 కార్యక్రమం అదివారం నిర్వహించారు. మంగళగిరి అర్బన్ పరిధిలో ఇందిరానగర్ నందు డ్రైనేజ్ పూడికలు తీసే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ అలీం బాషా మాట్లాడుతూ అక్టోబర్ 2వ తేదీ వరకూ నగర పాలక సంస్థ వారి ఆద్వర్యం లో స్వచ్చతా హి సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నగర పాలక సంస్ద పరిధిలో వార్డులలో ఆరోగ్య సంరక్షణ సేవలు, బ్లీచింగ్, దోమల నివారణ, మందుల పిచికారీ, డంప్‌ల తొలగింపు, మొక్కల పెంపకం, పార్క్ లను శుభ్రపర్చడం వంటి తదితర కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. విద్యుత్, నీరు ఆదా, ప్లాస్టిక్ నిరోధం, తాగునీరు క్లోరినేషన్ చేయడం, ఆరోగ్యకరమైన జీవితం, తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామని నగర పాలక సంస్థ కమీషనర్ తెలిపారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ మరియు హ్యాపీ హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరం




**తెనాలి రూరల్ న్యూస్ :** ఇండియన్ రెడ్ క్రాస్ మరియు హ్యాపీ హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్యర్యం లో ఈ ఆదివారం చిలుమురు గ్రామం నందు హ్యాపీ హాస్పిటల్ మరియు నిర్వహించిన,హెల్త్ క్యాంపు నందు 200మందికి ఉచితంగా వైద్య పరీక్షలు జరిపి వారికి కావలిసిన మందులు ఇచ్చి వారు ఆరోగ్యం గా ఉండటానికి తీసుకోవాలిసిన జాగ్రతలు గురించి,డాక్టర్ పవని ప్రియాంక (ఎం డి ) వివరించారు ఈ కార్యక్రమం నందు డాక్టర్ అరుణ్ తేజ్ (ఎం డి ),రెడ్ క్రాస్ చైర్ పర్సన్ శ్రీమతి ముమ్మానేని భానుమతి, హాస్పిటల్ స్టాఫ్ సాంబయ్య, నాగరాజు, అశోక్, డ్యూటీ డాక్టర్ రిషీత, సంధ్య, నవీన్, కోశాధికారి నాళ్ళం శ్రీమన్నారాయణ మూర్తి మొదలగు వారు పాల్గొన్నారు

# రఘురామ కృష్ణంరాజు దిష్టి బొమ్మ దగ్ధం



**తెనాలి క్రైమ్ మేజర్ న్యూస్:** తెనాలిగాంధీ చౌక్ నందు ఆదివారం ఉండి నియోజకవర్గ శాసనసభ్యులు రఘురామ కృష్ణంరాజు దిష్టిబొమ్మను స్థానిక జేఏసీ ఆధ్వర్యంలో దగ్ధం చెయ్యటం జరిగింది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫ్లెక్సీ చించివేతను నిరసిస్తూ జే ఏ సి ఆధ్వర్యంలో లో రఘురామ కృష్ణంరాజునీ తక్షణమే అరెస్టు చేయాలని భారత రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబద్కర్ ని అవమానకరంగా మాట్లాడి ఫ్లెక్సీ చించటం క్షమించరాని నేరం అనీ కార్యకర్తలు నినాదాలతో నిరసన వ్యక్తం చేసారు జేఏసీ ఖండించింది ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు కనపర్తి అనిల్ బొనిగల ప్రదీన్ కారుమంచి సునీల్ గట్టేటి సురేంద్ర అక్కి దాస్ కిరణ్ కుమార్ కంచర్ల కోటేశ్వరరావు కంచర్ల శ్రీను బండి కళ్ళ బుల్లియ్య మంచాల సందీప్ జిమ్మి సతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల కోసం మంచి ప్రభుత్వం

- **జగన్ పాలన పోవటంతో గుండెల్లో పెనుభారం దిగిందంటున్న ప్రజలు**
- **సంక్షోభంలోనూ సంక్షేమాన్ని, అభివృద్ధిని కొనసాగిస్తున్న యన్ డీ ఏ కూటమికి కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు ..**
- **ప్రభుత్వ వంద రోజుల పాలనపై ప్రజల్లో హర్షాతిరేకం ఈమని బాలు**



**గుంటూరు మేజర్ న్యూస్:** యన్ డీ ఏ కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలన పట్ల ప్రజలు అనందం వ్యక్తం చేస్తున్నారని, ప్రధానంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సుపరిపాలనపై ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని శాలివాహన నాయకుడు ఈమని బాలు తెలియజేశారు తిరుమల లడ్డూ వివాదం గురుంచి తిరుమల లడ్డూ వివాదం విషయంలో సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్న సంగతి తెలిసిందే. ఈమని బాలు సైతం ఈ వివాదం గురించి తాజాగా రియాక్ట్ అయ్యారు. టీటీడీ లడ్డూ ప్రసాదాన్ని జంతువుల కొవ్వు, చేప నూనెతో కల్తీ చేసి కోట్ల సంఖ్యలో హిందువుల మనోభావాలతో ఆడుకోవడం క్షమించరాని నేరం అని ఈమని బాలు రియాక్ట్ అయ్యారు. తిరుమల ప్రపంచ ప్రఖ్యాతి గల పుణ్యక్షేత్రం అని ఆ క్షేత్రం ప్రసాదంలో నాలుగు రాళ్లు మిగుల్చుకోవాలనే దురుద్దేశంతో జంతువుల కొవ్వు సైతం వెయ్యడానికి వెనుకాడని వాళ్లను క్షమించకూడదని ఈమని బాలు అన్నారు

## ఉప ముఖ్యమంత్రితో టి.టి.డి. ఈవో భేటీ

**పవిత్ర ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగంపై చర్చ**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తో తిరుమల తిరుపతి దేవస్థానం (టి.టి.డి.) కార్యనిర్వహణాధికారి జె.శ్యామల రావు ఆదివారం మధ్యాహ్నం సమావేశమయ్యారు. తిరుమల శ్రీవారి ప్రసాదాలు అందించారు. పవిత్ర ప్రసాదం లడ్డూ తయారీలో వినియోగించిన నెయ్యి కల్తీతో కూడినదనీ, అందులో జంతు అవశేషాలు ఉన్నాయనే అంశంపై ఈవో పలు వివరాలను ఉప ముఖ్యమంత్రికి తెలిపారు. గత పాలక మండలి హయాంలో నెయ్యి సరఫరాదారును ఎంపిక చేసిన ప్రక్రియను, ల్యాబ్ పరీక్షల్లో వెల్లడైన ఫలితాలను తెలిపారు. ప్రస్తుతం లడ్డూ ప్రసాదం, శ్రీవారి ప్రసాదాల తయారీలో నిబంధనలను, శాస్త్రోక్తమైన నియమాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని ఈవో తెలియచేశారు. టీటీడీ సంప్రోక్షణ కార్యక్రమాన్ని చేపడు తోందని తెలిపారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పలు సూచనలు చేశారు. ధార్మిక అంశాలలో రాజీ వద్దని స్పష్టం చేశారు. భక్తుల మనో భావాలకు విఘాతం కలగకుండా చూడాలని సూచించారు.

## నారాయణమ్మకు నివాళులర్పించిన పేట విశ్వబ్రాహ్మణ సంఘస్తులు



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి చిలకలూరిపేట నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి ప్రత్తిపాటి నారాయణమ్మ ఇటీవల స్వర్గస్తులైన నేపథ్యంలో ఆదివారం నారాయణమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు ఉండవల్లి హనుమయ్య , పట్టణ విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు సిద్ది సుబ్బారావు, మరియు సంఘ నాయకులుపాల్గొన్నారు.

## నామినేటెడ్ పోస్టుల భర్తీకి సీఎం చంద్రబాబు కసరత్తు

**కష్టపడ్డ నేతలకే ప్రాధాన్యం ఇస్తామంటున్న చంద్రబాబు**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని, వారి త్యాగాలను మర్చిపోలేమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. త్వరలో నామినేటెడ్ పదవుల భర్తీ చేపడతామని తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, గ్రామస్థాయి పార్టీ నేతలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వమని ప్రజలు అంటున్నారన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి.. ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరించాలని నేతలకు సూచించారు. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేయనున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతు కొవ్వు వినియోగించి ప్రజల మనోభావాలు దెబ్బతీసిందని, దోషులను వదిలిపెట్టమని హెచ్చరించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతూ..వ్యవస్థలను చక్కబెతున్నట్లు చంద్రబాబు చెప్పారు. "ప్రజల సెంటిమెంట్‌తోనూ ఆడుకునే స్థాయికి వైకాపా దిగజారింది. నేరం చేయడం, తప్పించుకోవడానికి ఎదురుదాడి చేయడం వారికి అలవాటుగా మారింది. ఇలానే వదిలేస్తే అబద్ధాలను పదేపదే చెప్పి ప్రజలను మోసం చేస్తారు. అధికారం చేపట్టగానే తిరుమల నుంచే ప్రక్షాళన మొదలుపెట్టాం. తిరుమలలో గోవింద నామస్మరణే వినపడాలి. తిరుమలలో ఏ ఇతర నినాదాలు వినపడకూడదని ఆదేశించాం. 2029 నాటికి తెదేపాను తిరుగులేని శక్తిగా మారుస్తాం. నామినేటెడ్ పోస్టుల భర్తీకి కసరత్తు చేస్తున్నాం. పార్టీ కోసం కష్టపడిన వారికి నామినేటెడ్ పదవులు. కూటమిలోని మూడు పార్టీల్లో కష్టపడ్డ నేతలకు ప్రాధాన్యం. కార్యకర్తలకు ప్రమాద బీమాను రూ. 2లక్షల నుంచి రూ. 5లక్షలకు పెంచాం. కార్యకర్తలు స్వతహాగా ఎదిగేలా ఎంపవర్‌మెంట్ చేస్తాం" అని చంద్రబాబు తెలిపారు.

# ఆర్థిక సంక్షోభంలోను సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న చంద్రబాబు..





- 100 రోజుల్లోనే హామీలు అమలు చేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం
- దేశంలోనే తిరుగులేని విధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందించిన కూటమి ప్రభుత్వం
- రాష్ట్రంలోనే ఆదర్శ పట్టణంగా వినుకొండను తీర్చిదిద్దుతా
- తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు

**వినుకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రం ఆర్థిక సంక్షేమంలో ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన సుపరిపాలన అందిస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని అందుకు 100 రోజుల్లో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలే నిదర్శనమని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని 11,12వ వార్డుల్లో వినుకొండ మునిసిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై వార్డులను సందర్శించి ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఒక్కసారిగా 4000, దివ్యాంగులకు 6000 పెంచడమే కాక, మొదటి నెలలో ఒక్కొక్కరికి 7000 రూపాయలు చొప్పున అందించడం దేశంలోనే ఒక తిరుగులేని సంక్షేమ చరిత్రని ఆయన పేర్కొన్నారు. 1674 కోట్లు దాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి ఆదుకున్నారని, నిధులు అందించి పంచాయతీలకు ప్రాణం పోసారన్నారు. ఉద్యోగస్తులకు ఒకటో తేదీన జీతాలు అందించడం, పేదల కోసం రాష్ట్రవ్యాప్తంగా కేవలం రూ. 5 ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లు పునః ప్రారంభించడం జరిగింది అన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు సుపరిపాలన అందించాలని దిశగా పనిచేస్తున్నా యన్నారు. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం సహకారం చేస్తుందని ఆ దిశగా కేంద్రం సహకారం అందిస్తుందని ఆ దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచన చేస్తున్నారని ఆయన అన్నారు. ఇటీవల విజయవాడ నగరం వరదలలో ఆర్థిక నష్టాన్ని ఆపలేకపోయిన ప్రాణ నష్టం లేకుండా సీఎం చంద్రబాబు నాయుడు 10 రోజుల పాటు బస్సులో ఉండి నిద్రాహారాలు మాని ప్రజలను ఓ తండ్రిలా కాపాడాలని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం అన్యాయంగా అర్హులైన వారికి కూడా పెన్షన్ ఇవ్వలేదని, అటువంటి వారిని గుర్తించి అర్హత మేరకు పెన్షన్లు అందించే కార్యక్రమం కూటమి ప్రభుత్వం చేపట్టిందని అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతి రోజు నుండి కొత్త పెన్షన్లకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు నిద్ర లేకుండా చేసిన "ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్" ను రద్దుచేసి ప్రజల ఆస్తులకు భద్రతను కల్పించడం జరిగిందన్నారు. నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీని త్వరలో కోటని ప్రభుత్వం చేపడుతుందని వివరించారు. ప్రజల ఆకాంక్షలకు అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారు కాబట్టే నేడు రాష్ట్ర ప్రజలంతా "ఇది మంచి ప్రభుత్వం" అని ప్రశంసిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో వినుకొండను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు అన్నారు. ఘాట్ రోడ్డు, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణం, టిటిడి కళ్యాణ మండపానికి ప్రభుత్వం నిధులు కేటాయించిందని త్వరలో ఆ పనులు పూర్తి చేస్తామన్నారు. ఎన్ఎస్పి స్థలంలో జాషువా లైబ్రరీ, స్టేడియం, ప్రభుత్వ కార్యాలయాలు, షాపింగ్ కాంప్లెక్స్, పార్క్ తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. వినుకొండ పట్టణానికి శాశ్వతంగా త్రాగునీటి సమస్యను పరిష్కరించడమే తన ధ్యేయమన్నారు. డ్రైనేజీ, వీధిలైట్లు, లో వోల్టేజీ తదితర ప్రజల మౌలికవస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉండి సమస్యను పరిష్కరించే బాధ్యత తనదని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు, మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, నిస్సంకర రావు శ్రీనివాసరావు, టిడిపి నాయకులు పీవీ సురేష్ బాబు,గంధం కోటేశ్వరరావు, ఆయుబ్ ఖాన్, షమీం ఖాన్, టిడిపి నాయకులు ఆయా అవార్డుల ప్రజలు పాల్గొన్నారు.

## సామాజిక ధిక్కార కవి జాషువా : డాక్టర్ గరికపాటి గురజాడ



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

సామాజిక అధికార కవి జాషువా అని కేంద్ర విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ గరికపాటి గురజాడ పేర్కొన్నారు. మహాకవి గుర్రం జాషువా 129వ జయంతి వారోత్సవాల్లో భాగంగా మహాకవి జాషువా కళాపేథం ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలోని అన్నమయ్య కళా వేదికలో జాషువా పద్యానికి పట్టాభిషేకం అంశం పై సభ జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి డొక్కా మాణిక్య వర ప్రసాద్ అధ్యక్షత వహించారు. తొలుత సభాసదులు డాక్టర్ గరికపాటి గురజాడని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ గరికపాటి గురజాడ మాట్లాడుతూ జాషువా పద్యాల్లో నవ రసాలు ఉంటాయని ప్రశంసించారు. మహాకవి గుర్రం జాషువా సున్నితమైన మనస్కుడని అదే ఆయన గొప్ప లక్షణమని తెలిపారు. గుర్రం జాషువా ప్రపంచంలో ప్రతి వస్తువులో భగవంతుడిని చూశాడని తెలిపారు. ఆయన తన కన్న తల్లిని గురించి గొప్పగా కవిత్వీకరించాలని వివరించారు. కన్నతల్లిని ప్రేమించగలిగినవాడే సమాజాన్ని ప్రేమిస్తాడని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది గడ్డం ఎలీషా, కవి నాటక ప్రయోక్త దేవరపల్లి ప్రభుదాస్, పినపాటి మోహన్రావు అత్తోట జోసెఫ్, సాహితీ పరిశోధకులు పారా అశోక్, చిట్టిపోతు మస్తానయ్య, జన చైతన్య వేదిక అధ్యక్షులు వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లడ్డు కల్తీ వ్యవహారంలో సిట్ విచారణను స్వాగతిస్తున్నాను

**శ్రీవాణి లెక్కలు కూడా తేల్చాలి**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించడంపై ఐజీ స్థాయి అధికారి నేతృత్వంలో సిట్ ఏర్పాటును . స్వాగతిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న ఈ నిర్ణయంతో తిరుమలలో చోటు చేసుకున్న ఈ అపవిత్రత ఎవరివల్ల ఎందుకు జరిగిందనే విషయం బయటకు వస్తుంది. ఇదే సందర్భంలో తిరుమలలో శ్రీవాణి టిక్కెట్ల వ్యవహారంపైనా విచారణ చేపట్టాలని కోరుతున్నాను. శ్రీవాణికి సంబంధించిన లెక్కాచారాన్ని నిపుణులతో విచారణ చేయించాలి. భగవంతుడికి చేసే సేవల విషయంలోనే కాదు ఆర్థికపరమైన అంశాలలోనూ గత పాలకులు ఏ విధమైన పెడపోకడలు అవలంభించారో ప్రజలకు తెలియాల్సిన సమయం ఇది.

# అడ్డగోలుగా చెట్ల నరికివేత.. పర్యావరణానికి పాతర





**రెంటచింతల, మేజర్ న్యూస్ :** మానవ మనుగడకు అత్యంత ఆవశ్యకాల్లో చెట్లు అగ్రస్థానం ఆక్రమిస్తాయి. అటువంటి ప్రాణప్రదమైన వృక్షజాతిని యథేచ్ఛగా నరికి వేస్తూ.. చేజేతులా నాశనం అవుతున్న మనిషి జీవితం స్వయంకృ తాపరాధానికి సజీవ ఉదాహరణ రెంటచింతలలో ఆదివారం చెట్ల నరికివేత. మానవ మనుగడ, సర్వ జీవుల సుఖ జీవనానికి వృక్ష సంపదను రక్షించాలని వేదాలు, పురాణాలు ఘోషిస్తున్నాయి. ప్రకృతిని పచ్చగా, ఆహ్లాదకరంగా, ఆరోగ్యకర వాతావరణం గా మార్చే శక్తి ఒక్క వృక్షాలకే ఉంది. తొలుత మొక్కలుగా ఉన్నా పిదప వృక్షాలుగా రూపాంతరం చెంది మనకు, పశు పక్షాదులకు ప్రాణవాయువు అందిస్తూ త్యాగానికి మారోపేరుగా చెట్లు అలరారుతున్నాయి. అవి అలసిన మనసుకు చల్లని నీడనిచ్చి చక్కని ప్రశాంతతను కలిగిస్తాయి. పర్యావరణ పరిరక్షణకు అంగరక్షకులుగా వ్యవహరిస్తాయి. విద్యుత్ శాఖ మరమ్మత్తుల, నిర్వహణ పనుల్లో భాగంగా గత రెండు రోజులుగా రెంటచింతలలో విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల నరికివేత కార్యక్రమం కొనసాగింది. అయితే విద్యుత్ వైర్లకు తగిలిన కొమ్మలను నరకటం పరిపాటే గాని, అవసరం

**- వివాదాస్పదంగా ప్రధాన రహదారి చెంత చెట్ల నరికివేత**

లేకున్నా చెట్టు మొదలుకంటా నరికివేత కార్యక్రమం ఆదివారం చోటు చేసుకోవటం వివాదాస్పదంగా మారింది. కొన్ని చెట్లను కొమ్మల వరకే నరకగా, ఎక్కువగా చెట్టు సగభాగాన్ని, మొదలు వరకు మిషన్ తో కోశారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసే ఈ తరహా చర్యలు తప్పనిసరి అయినప్పటికీ అవసరం లేకుండా, మళ్లీ ట్రిమ్మింగ్ చేసే పనిలేకుండా ఒకేసారి చెట్లను నరికి వేయటాన్ని తప్పుబడుతున్నారు. రెంటచింతల ప్రధాన రహదారిపై ఉన్న చెట్లు అనాదికాలంగా ప్రయాణికులు, పాదాచారులు, బాటసారులు సేద తీరేందుకు వరప్రసాదంగా ఉన్నాయి. ఆదివారం చెట్ల నరికివేత ట్రాన్స్కో ఆధ్వర్యంలో జరగలేదని ఏఈ మస్తాన్ వలి స్పష్టంగా పేర్కొన్నా విద్యుత్ లైన్ల మరమ్మత్తుల సాకుతో కొందరు వ్యక్తులు చెట్ల నరికివేతను దగ్గరుండి పర్యవేక్షించడం వివాదాస్పదమైంది. చెట్ల నరికివేత పై ఆగ్రహించిన సిపిఐ మండల కార్యదర్శి కేతావత్ రంగనాయకులు వారితో వాగ్వాదానికి దిగారు. చెట్ల నరికివేతతో చెట్ల కింద బతుకు బండి పెట్టుకుని జీవనం సాగిస్తున్న చిన్న వ్యాపారుల జీవనోపాధి దెబ్బతింటుందని, పాదాచారులకు నిలువ నీడ లేక దుర్భరమవు తుందని ఇది దుర్మార్గమని వాదనకు దిగారు. పచ్చని చెట్లను కొట్టివేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకై కోట్ల రూపాయలు వెచ్చించి మొక్కలు నాటేందుకు ఖర్చు పెడుతున్న ప్రభుత్వం.. అవి ఎదిగిన తర్వాత మళ్లీ వాటిని నరికి వేస్తున్న నేపథ్యంలో పర్యావరణానికి నష్టం కలగజేస్తున్న కారకులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. పచ్చదనం పెంచాలని ప్రభుత్వాలు వివిధ పథకాలు అమలు చేస్తున్నా ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లోపంతో పెరిగిన చెట్లను నరుకుతుండటం పలు విమర్శలకు తావిస్తోంది. ఒకవైపు ప్రభుత్వం మొక్కలు నాటి పచ్చదనం పెంపొందిస్తుంటే మరోవైపు కొందరు వ్యక్తులు చిన్నపాటి సంఘటనలను సాకుగా చూపి ప్రధాన రహదారిని ఎడారిగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వృక్షో రక్షతి రక్షితః అన్న వేద సూక్తి గొప్పతనాన్ని అర్థం చేసుకొని ప్రకృతి రక్షణకు పూనుకోవాలని ఈ సందర్భంగా పర్యావరణహితులు సెలవిస్తున్నారు.

# అమ్మ చేయూత సంస్థ సేవలు ప్రశంసనీయం



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఆదరణ వృద్ధాశ్రమంలో అమ్మ చేయూత చారిటబుల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గుల్లపల్లి రఘురాం, సుప్ర కుమార్తె గుల్లపల్లి శిశిర పుట్టినరోజు సందర్భంగా ఆదివారం వృద్ధులకి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి సభ్యులు మర్రి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ అమ్మ చేయూత చారిటబుల్ స్వచ్ఛంద సంస్థ సేవలు ప్రశంసనీయం అని అన్నారు. మానవత్వం మా ధ్యేయం, మానవసేవే మాధవసేవ అనే సిద్ధాంతాన్ని నమ్మి సంస్థ సభ్యులు ఎంతోమంది పేదలకి ఆపన్న హస్తంగా నిలుస్తున్నారని కొనియాడారు. మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గార్లపాటి ప్రభాకర్ మాట్లాడుతూ సంస్థకి దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. అనంతరం రైల్వే స్టేషన్, బస్టాండ్ సెంటర్లోని అన్నార్తులకి భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లవరం ఎంపిటిసి కళ్యం వీర భాస్కర్ రెడ్డి, సంస్థ ప్రెసిడెంట్ కుమ్మరి దస్తగిరి, సభ్యులు పిక్కిలి శివ, మల్ల వెంకటేశ్వర్లు, చింకా అంకమ్మరావు, బొంత కోటయ్య, రత్తయ్య, సిద్దెల కోటేశ్వరరావు, రాజవరపు గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో పజల మన్ననలు పొందిన ఇస్మాయిల్

**బదిలీపై వెళ్లిన శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ ఇస్మాయిల్‌కు ఘన సన్మానం**



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** విధి నిర్వహణలో పట్టణ ప్రజల మన్ననలు, ఉంది పారిశుధ్య కార్మికుల అభి మానాన్ని చూరగొన్న వ్యక్తి శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ ఇస్మాయిల్ అని సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి నాగభైరు రామసుబ్బాయమ్మ చెప్పారు. చిలకలూరిపేట మున్సిపాలిటీలో శానిటరీ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహించిన షేక్ ఇస్మాయిల్ బదిలీపై వినుకొండ మున్సిపాలిటీకి వెళ్లారు. ఈ సందర్భంగా ఆదివారం సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ నాయకులు, పారిశుధ్య కార్మికులు ఇస్మాయిల్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగభైరు సుబ్బాయమ్మ మాట్లాడుతూ అన్నివర్గాలకు చెందిన ప్రజల మన్ననలు పొందుతూ సేవలందించే అధికారులు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని, అటువంటి వారిలో ఇస్మాయిల్ ఒకరని కొనియాడారు. పారిశుధ్య కార్మికుల సమస్యల విషయంలోనూ ఇస్మాయిల్ సానుకూలంగా స్పందించే వారిని ,వారి సమస్యలను పరిష్కరిస్తూనే పట్టణ పారిశుధ్యంలో రాజీలేకుండా విధులు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు సాధారణమని, కాని చిలకలూరిపేటలో పనిచేసిన కాలం మరిచిపోలేదని, ఎంతో మంది ఆప్తులను మిత్రులను సంపాదించుకున్నాన్నారు. తన పదవి కాలంలో నాకు అన్ని విధాలుగా సహకరించిన చిలకలూరిపేట పట్టణ ప్రజలకు, పట్టణ పారిశుధ్యాన్ని మెరుగు పరచటానికి తనతో కలసి ప్రయాణించిన పారిశుధ్య సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షుడు పేలూరి రామారావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొమరగిరి చెంచయ్య, పుటల అక్కులయ్య, కె.బాలకోటి, యకసిరి ఆదినారాయణ, గంగాధర్, ఎ అంజయ్య, ఆవుల పోతురాజు, పి సురేష్, దేవసహాయం, నాగేశ్వరరావు, జయరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం పాదయాత్ర ప్రారంభం




**వినుకొండ, మేజర్ న్యూస్ :** అతి పురాతనమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన భక్త బృందం ఆలయ నిత్య అన్నదాన ప్రధాన సేవకులు జాజుల మాల్యాద్రి ఆధ్వర్యంలో శ్రీశైలం పాదయాత్ర ప్రారంభించారు. తొలి ఏకాదశి పండుగ సందర్భంగా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వర్షాలు విస్తారంగా కురవాలని శ్రీశైలం సాగరు డ్యాములు నీళ్లతో నిండాలని రైతులకు కాలువల ద్వారా పంటలకు నీళ్లు రావాలని సంకల్పం చేయడం జరిగింది. ఆ సంకల్పం నెరవేరిన శుభ సందర్భంగా ఆదివారం వినుకొండ నుండి శ్రీశైలం మహా పాదయాత్ర కార్యక్రమాన్ని ఆలయ గౌరవ సేవకులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో బద్దిక నరసింహారావు, వెంకటేశ్వర్లు అనుముల రామకృష్ణ సరోజనమ్మ కృష్ణవేణి 21 మంది భక్త బృందం మహా పాదయాత్రలో పాల్గొన్నారు.

## సదాశివరావుకు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ శ్రేణులు



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి తిరిగి వస్తున్న మాజీ మార్కెట్ యార్డు చైర్మన్, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావుకు వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఆయన అభిమానులు నాదెండ్ల మండల నాయకులు గ్రామ ప్రజలు స్వదేశాగమన శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వాగత బ్యానర్లు ఏర్పాట్లు చేశారు.

## సంక్షోభ సమయంలో జనక్షేమం కోసం పనిచేసింది మంచి ప్రభుత్వం జవ్వాజి మదన్



**చిలకలూరిపేట రూరల్, మేజర్ న్యూస్ :** మొదటి 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం"అని ప్రజల చేత అనిపించుకుంది కూటమి ప్రభుత్వం. దిగ్విజయంగా వంద రోజులు పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా మాజీ మంత్రి,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలు మేరకు ఆదివారం చిలకలూరిపేట మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి మదన్ ఆధ్వర్యంలో కుక్కపల్లివారిపాలెం, వేలూరు గ్రామాలలో "ఇది మంచి ప్రభుత్వం" కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి. శ్రీనివాసరావు, గ్రామ పార్టీ నాయకులు కట్ట వేణు, కల్లూరి రామారావు, కుక్కపల్లివారిపాలెం సర్పంచ్ రాజేశ్వరి, కట్ట వెంకటేశ్వర్లు మరియు గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని ప్రజాప్రభుత్వానికి మద్దతుగా నిలవడం జరిగింది.

## ఓణీల వేడుకకు హాజరైన వేముల



**వినుకొండ, మేజర్ న్యూస్ :** భూమిరెడ్డి రామచంద్రారెడ్డి కుమార్తె జోషిత రెడ్డి ఓణీల వేడుక కార్యక్రమానికి హాజరైన బీసీ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు వేముల శ్రీనివాసరావు మాట్లాడుతూ, అంకమ్మ తల్లి దేవస్థానం కమిటీ సభ్యులు బీసీల అభ్యున్నతికి బీసీ యునైటెడ్ ఫ్రంట్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బత్తుల హనుమంతరావు, కుంచాల తిరుమల బాబు, బత్తుల సురేష్, గుంజి మణికంఠ ,తన్నీరు గంగయ్య, కుంచాల సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనసేన బెస్ట్ ఆప్షన్ ..

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



ఏపీలో మూడు ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. ఇందులో రెండు నిండుగా అధికారం అనుభవించినవి. ఏపీలో మూడు ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. ఇందులో రెండు నిండుగా అధికారం అనుభవించినవి. మూడవ పార్టీ అధికారంలో భాగస్వామిగా మాత్రమే ఉంది. ఆ మూడు పార్టీలే టీడీపీ వైసీపీ, జనసేన. ఇందులో రేపటి రోజుల అధికారంలోకి వచ్చే చాన్స్ జనసేనకు కచ్చితంగా ఉంది. ఎందుకంటే ఏపీ ప్రజలు ఎప్పటికపుడు మార్పుని కోరుకుంటారు. వారు అలా కోరుకోకపోతే కంచుకోట లాంటి కాంగ్రెస్ అడ్డాలో టీడీపీ వచ్చేది కాదు, టీడీపీకి పట్టుగొమ్మ లాంటి ఏపీలో వైసీపీ అడుగుపెట్టేది కాదు, ఇక జనసేనకు కూడా ముందు ముందు అవకాశాలు దండీగా ఉన్నాయి. జనసేన కూడా నెమ్మదిగా తన రాజకీయ వ్యూహాన్ని అదే దిశగా అమలు చేస్తూ పోతోంది.

మరో వైపు చూస్తే ఏపీలో టీడీపీ అధికారంలో ఉంది. అధికారం ఆ పార్టీకి కొత్త కాదు, టీడీపీ పెద్ద పార్టీ. ఇక టీడీపీలో చేరాలని ఎవరైనా అనుకున్నా నాలుగు దశాబ్దాల పార్టీ అది. ఆ పార్టీలో మొదటి నుంచి ఉన్న నాయకులు కోకొల్లలుగా ఉన్నారు. అంతే కాదు ఆ పార్టీలో ఇప్పటికే హౌజ్ ఫుల్ గా ఉంది. ఎవరు వచ్చి చేరినా కూడా టీడీపీలో అందరిలో ఒకరుగా ఉండాల్సిందే. మరో వైపు చూస్తే టీడీపీలో ఒక బలమైన సామాజిక వర్గం పెత్తనం అన్యాపదేశంగా ఉంటూ ఉంటుందని కూడా అంటారు. దాంతో స్వేచ్చను కోరుకునే వారు కొంత ఆలోచిస్తున్నారు. ఇక వైసీపీలో అయితే అధినాయకత్వం పోకడలు చూసిన వారు విసుగు చెందిన వారు ఉన్నారు వైసీపీని పార్టీగా కాకుండా ఒక కార్పొరేట్ సంస్థగా నడుపుతున్నారు అన్న విమర్శ ఉంది.పవన్ ముందు చిన్నబోయిన ఏపీ బీజేపీ నా పార్టీ అన్నట్లుగా వైసీపీ అధినాయకత్వం వ్యవహరిస్తూ ఉన్న వాళ్ళు ఉండవచ్చు లేని వారు పోవచ్చు అన్న ఆలోచనలు చేస్తోంది అని అంటున్నారు. ఈ పరిణామాలతో ఏళ్ళ తరబడి వైసీపీలో ఉన్న వారు కూడా తమ బంధాలను తెంచుకుంటున్నారు. వీటికి మించి వైసీపీలో నియోజకవర్గం నాయకులకు విలువ లేదని ఒక అసంతృప్తి కూడా ఉంది అంటున్నారు. మరో వైపు చూస్తే జనసేన వైసీపీ వారికి బెస్ట్ ఆప్షన్ గా కనిపిస్తోంది. అది ఎలా అంటే టీడీపీకి యాంటీగా పాలిటిక్స్ చేసిన వారికి ఇపుడు జనసేనలో చేరడమే ఉత్తమంగా ఉంది అని అంటున్నారు. జనసేనలో అధినాయకుడు పవన్ కళ్యాణ్ నియంత పోకడలు చూపించరు అని అంటున్నారు

.ఆయన ఒక నాయకుడిని నమ్మారు అంటే ఆయనకే నియోజకవర్గం పగ్గాలు అప్పగిస్తే వారే అక్కడ ఫుల్ హ్యాపీగా పనిచేసుకోవచ్చు అని అంటున్నారు. అంతే కాదు జనసేనలో చేరితో ఒక బలమైన సామాజిక వర్గం అండ దొరుకుతుంది. ఏపీలో మొత్తం జనాభాలో పాతిక శాతం ఉన్న ఆ జనాభా లేకుండా గెలుపు తీరాలకు చేరుకోవడం ఎవరికైనా కష్టమే. అది జనసేనకు పునాదిగా ఉండడంతో ఆ వైపు వస్తున్నారు అని అంటున్నారు. అదే విధంగా చూస్తే మెగాభిమానులు కూడా జనసేనలో నాయకులకు అండగా ఉంటారు. యువత మహిళ అభిమానులు కూడా ఆ పార్టీకి పెట్టని కోటగా ఉంటున్నాయి. ఇవన్నీ వెరసి సాలిడ్ ఓటు బ్యాంక్ ని క్రియేట్ చేస్తున్నాయి. ఆ మాత్రం ఈ మాత్రం సొంత పలుకుబడి ఉండి కొన్ని ఓట్లు తమ వెంటే ఉంటే జనసేన ఓటు బ్యాంక్ తో దానిని మిక్స్ చేసి హాయిగా గెలవవచ్చు అన్నది చాలా మంది ఆలోచన. %యాశ్రీంశీ =ఘుం% – మోడీ గారూ జోక్యం చేసుకోండి... జగన్ లేఖ అందుకే జనసేనలో చేరేందుకు వైసీపీ నేతలు అత్యధికం ప్రిఫర్ చేస్తున్నారు అని అంటున్నారు. ఇక 2026లో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య బాగా పెరుగుతుంది. దాంతో ఇలా జనసేనలో చేరిన వారికి టికెట్లు దక్కుతాయని కూడా భావిస్తున్నారు. రాజకీయ పరిణామాలు ఏమైనా మారి జనసేన ఒంటరిగా పోటీ చేస్తే ఇక తిరుగేలేదు అని భావించే ముందు చూపు ఉన్న వారు కళ్ళు మూసుకుని జనసేనకు ఓటు వేస్తున్నారు. వీటికి మించి పవన్ కళ్యాణ్ దగ్గర తమకు గౌరవం ఉంటుందని ఆయన ఏమి చెప్పినా వింటారని కూటమిలో జనసేనకు ఉన్న ప్రాధాన్యత రిత్యా నామినేటెడ్ సహా కీలక పదవులు కూడా రానున్న కాలంలో అందుకోవచ్చు అని ఆశపడుతున్న వారు కూడా ఆ వైపు చూస్తున్నారు. ఇక రాజకీయంగా అన్ని విషయాల మీద అవగాహన ఉన్న వారు ఆలోచించేది ఏంటి అంటే ఏపీలో టీడీపీ కి ఆల్టర్నేషన్ గా జనసేన మాత్రమే ఫ్యూచర్ లో ఉంటుందని దాంతో పాటు పవన్ లో రాజకీయాల పట్ల ఉన్న తపన, ప్రజలకు సేవ చేయాలన్న ఆలోచనలు అన్నీ కలసి జనసేనను బలమైన పార్టీగా మారుస్తాయని భావించే అందులోకి వెళ్తున్నారు అని అంటున్నారు. సో ఏపీలో ఇపుడు హాట్ ఫేవరేట్ పార్టీ ఏదైనా ఉంది అంటే అది జనసేన అని చెబుతున్నారు.

# తిరుమలను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చిన వైకాపా

- ధ్వజమెత్తిన సీఎం చంద్రబాబు
- ఎప్పటికప్పుడు లెక్కలు వెంకన్న సరిచేస్తారు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గత ఐదేళ్లలో వైకాపా నేతలు తిరుమలను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఉండవల్లిలోని ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడారు. “2004లో క్లైమోర్ మైన్స్ దాడి నుంచి తిరుమల వేంకటేశ్వరస్వామే నన్ను కాపాడారు. నాకు వ్యక్తిగతంగానూ తిరుమల శ్రీవారంటే చిన్నప్పటి నుంచి ఎంతో నమ్మకం. ప్రపంచ వ్యాప్తంగా తిరుమలకు ఎంతో విశిష్టత ఉంది. ఇప్పటి వరకు పాలకులెవ్వరూ తిరుమల పవిత్రతను దెబ్బతీసే సాహసం చేయలేదు. ఏడుకొండలను వైఎస్ఆర్.. రెండు కొండలు అంటేనే చాలా పోరాటం చేశా. ఎంతో పవిత్రమైన శ్రీవారి ప్రసాదంలో జంతుకొవ్వు వినియోగించారు. లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేసి ప్రజల మనోభావాలు దెబ్బ తీశారు. వైకాపా ప్రభుత్వం శ్రీవారిని వదల్లేదు. ఎందరికో స్ఫూర్తిదాయకమైన పవిత్ర క్షేత్రంలో ఐదేళ్లుగా అపవిత్ర కార్యక్రమాలు జరిగాయి. స్వామి మహత్యం ఉంది కాబట్టే ఎంతో మంది లడ్డూని కాపీ చేయాలనుకున్నా చేయలేక పోయారు. అంతటి విశిష్టత ఉన్న లడ్డూ తయారీకి వాడే పదార్థాలకు రివర్స్ టెండరింగ్ పెట్టి నాణ్యత దెబ్బ తీశారు. నాసిరకం వారికి గేట్లు తెరిచినట్లుగా రివర్స్ టెండరింగ్ నిబంధనలు మార్చేశారు. ఫలితంగా ప్రధాన సంస్థలు ఏవీ టెండర్‌లో పాల్గొనలేక పోయాయి. రూ.320కి కిలో ఆవునెయ్యి వస్తుందా? ఇష్టానుసారం వీఐపీ టికెట్లు



అమ్ముకోవడం సహా కొండపై వ్యాపారాలు చేశారు. అన్యమతస్తులను తితిదే ఛైర్మన్‌గా చేశారు. తప్పు చేసిన అందరి అకౌంట్లు ఎప్పటికప్పుడు స్వామి వారు సెటిల్ చేస్తారు.. అది ఆయన మహత్యం” అని చంద్రబాబు అన్నారు.

**ఆగమ సలహాదారుల సూచన మేరకు శాంతి హోమం**

చేసిన తప్పుని సమర్థించుకుంటూ ప్రధానికి లేఖ రాయటానికి జగన్‌కు ఎంత ధైర్యమని చంద్రబాబు ధ్వజమెత్తారు. రాజకీయ ముసుగులో వచ్చిన నేరస్థుడు కాబట్టే జగన్‌ని ఎస్కోబార్ అన్నానని గుర్తు చేశారు. ఎంతో అపచారం చేసి సమర్థించుకుంటున్నారు.. నిన్నటి నుంచి ఒక్కొక్క స్టేట్‌మెంట్ చూస్తుంటే కడుపు రగిలిపోయి ఆవేశం వస్తోందని మండిపడ్డారు. ముఖ్యమంత్రిగా ఉన్నంతవరకు మతసామరస్యాన్ని కాపాడడం తన బాధ్యత అని స్పష్టం చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బ తినే విధంగా చేసిన అపచారాలన్నీ కప్పిపుచ్చుకుంటూ ఎదురు దాడి చేస్తే ఎలా అని ప్రశ్నించారు. వైకాపా ప్రభుత్వ హయాంలో 3.75లక్షల వీఐపీ టిక్కెట్లు ఇచ్చుకున్నారని తెలిపారు. “తిరుమలలో ఆగస్టు 15న జరిగిన తప్పునకు ఇప్పటికే యాగం చేశారు. తితిదే ఆగమ సలహామండలి శాంతి హోమం నిర్వహించాలని నిర్ణయించింది. సోమవారం ఉదయం 6గంటల నుంచి 10 గంటల వరకు శాంతి హోమం, పంచగవ్యప్రోక్షణ చేస్తారు” అని చంద్రబాబు వివరించారు.

**సిట్ నివేదిక ఆధారంగా చర్యలు**

తిరుమల ప్రక్షాళనకు దేవుడు తనకొక అవకాశం ఇచ్చారని.. శ్యామలరావుకి చెప్పి, అందుకను గుణంగా పనిచేయాలని ఈవోగా నియమించినట్లు వివరించారు. లడ్డూ నాణ్యతపై అనుమానంతోనే 4 ట్యాంకర్లలో నెయ్యి శాంపిల్స్‌ని ఎన్‌డీడీబీకి పంపామని.. ల్యాబ్‌లో పరీక్షల తర్వాత ఎస్ వేల్యూల్లో భారీ వ్యత్యాసాలు వెలుగు చూశాయని వెల్లడించారు. వెంటనే ఈవో సదరు సంస్థలకు నోటీసులు ఇచ్చి, బ్లాక్ లిస్ట్‌లో పెట్టారని, తదుపరి చర్యలకు నిపుణుల కమిటీ కూడా వేసి మళ్లీ టెండర్లు పిలిచారన్నారు. అక్రమాలపై ఐజీ, ఆపైస్థాయి అధికారితో సిట్ ఏర్పాటు చేస్తామని, సిట్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని చంద్రబాబు స్పష్టం చేశారు. స్వామి వారి పవిత్రతను ఎవరూ మలినం చేయలేరని, మొత్తం ప్రక్షాళన చేసి తిరుమలకు పూర్వ వైభవం తీసుకువస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

# మాజీ సీఎం జగన్ ఇంటి ముందు బిజెపి యువజన విభాగం ధర్నా

**మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఇంటిని ముట్టడించిన బిజెపి**

**గుంటూరు, మేజర్ న్యూస్ :** తిరుమల కల్తీ లడ్డు వివాదం నేపథ్యంలో భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో ఆదివారం జగన్ ఇంటి గేట్ ముందు ఆందోళన చేశారు. తిరుమల శ్రీవారి దేవాలయం వద్ద వెంటనే జగన్ మోహన్ రెడ్డి 108 ప్రదక్షిణాలు చేసి, మోకాళ్లపై కూర్చొని లెంపలు వేసుకుని హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది హిందువులను జగన్ మోహన్ రెడ్డి క్షోభకు గురి చేశాడని విమర్శించారు. ఇప్పటికైనా తిరుపతి లడ్డు విషయంలో తాను చేసిన తప్పిదాల పాపం మొన్నటి ఎన్నికల ఫలితాలలో పండింది. ఈ సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి ఇంటికి క బిజెపి యువమోర్చా నాయకులు. కాషాయ రంగులు వేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని బిజెపి యువమోర్చా నాయకులు డిమాండ్. చేశారు తిరుమల తిరుపతి దేవస్థానం నందు లడ్డు మరి ఇతర ఆహారాలలో కల్తీ చేశారని ఆందోళన. వ్యక్తం చేశారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఇంటి ముందు దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.

**ఆందోళనను అడ్డుకున్న పోలీసులు**

ఆందోళన చేస్తున్న బీజేపీ నేతలను అదుపులోకి



తీసుకుని మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం జనసేన నాయకులు మంగళగిరి పోలీస్ స్టేషన్ కు విచ్చేసి యువ మోర్చా నాయకులకు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదాన్ని ఏ విధంగా అయితే అపవిత్రం చేశారో రాష్ట్రంలోని అన్ని దేవాలయాలలోని ప్రసాదాన్ని కూడా ఇదే విధంగా అపవిత్రం చేసినట్టుగా అనిపిస్తుందని తక్షణమే అన్ని దేవాలయాల్లోని ప్రసాదాన్ని కూడా ఫుడ్ సేఫ్టీ కంట్రోల్ వారికీ పంపి ఆ ప్రసాదాలను కూడా పరిశీలించి నివేదిక ఇవ్వాలని అన్నారు. హిందూ దేవాలయాల్లో హిందువులు కాకుండా అన్యమతస్తులు ఉంటం వల్లే ఇటువంటి దుర్మార్గాలు జరుగుతున్నాయని అటువంటి అన్యమతస్తులను తక్షణమే విధుల నుంచి తొలగించి దేవాదయా శాఖను ప్రక్షాళన చేయాలని అలాగే తిరుమలలోని లడ్డు పప్రసాదానికి కేటాయించిన నెయ్యి ట్యాంకర్లను ఎవరైతే అధికారులు పరిశీలిస్తారో వారందరి జాబితా సేకరించి తక్షణమే వారందరిని భర్తరఫ్ చేయాలని జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. ఈనిరసన కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర కుమార్ బీజేపీ మంగళగిరి అసెంబ్లీ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్ బిజెపి యువమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవనీత్ కృష్ణారెడ్డి యువమోర్చా గుంటూరు, విజయవాడ బాపట్ల, కాకినాడ జిల్లా అధ్యక్షులు మైల హరికృష్ణ, నరసరాజు, మణికుమార్, పాపారావు యువమోర్చా రాష్ట్ర కార్యదర్శులు జీవన్ ప్రసాద్, శివ యువమోర్చా కోస్తాంధ్రజోన్ ఇంచార్జ్ అశోక్ రెడ్డి యువమోర్చా ఐటీ సెల్ స్టేట్ కన్వీనర్ జీవీ రెడ్డి, యువమోర్చా రాష్ట్ర కోశాధికారి కృష్ణ చైతన్య యువమోర్చా సోషల్ మీడియా స్టేట్ కన్వీనర్ రవి మణికాంత్ వాసు తదితరులు పాల్గొన్నారు.

# శారీరక దృఢత్వం పెంచేందుకు యోగ దోహదం..

**గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రతిరోజు యోగా చెయ్యడం వలన మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక దృఢత్వం కూడా మెరుగు పడుతుందని తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. ఈరోజు గుంటూరులో రాష్ట్రస్థాయి యోగ పోటీల్లో పాల్గొని విజేతలుగా గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈనెల 13 నుండి 15 వ తేదీ వరకు విశాఖపట్నం జిల్లా భీమిలి లో జరిగిన రాష్ట్ర స్థాయి యోగ పోటీలలో 10-12 సంవత్సరాల బాలికల పోటీలో షేక్ ఫాజాహ్



ఇర్ఫాత్ 2వ బహుమతి గెలుపొందారు, 16-18 సంవత్సరాల బాలికల పోటీల్లో రావెలకు చెందిన పి వి త్రివేణి మూడో స్థానంలో బహుమతి సాధించారు. గెలుపొందిన విజేతలకు గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ గారు బహుమతులు అందజేశారు. మానసిక వైద్య నిపుణులు ఆధ్యాత్మికవేతలు యోగా వలన ఎన్నో రకాల ఉపయోగాలు ఉన్నాయని, ప్రజలు తమ దైనందిన జీవితంలో యోగాను ఒక అంతర్భాగంగా చేసుకోవాలని ఎమ్మెల్యే నసీర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ గుంటూరు జిల్లా సెక్రెటరీ యోగ వెంకట్, అసిస్టెంట్ రాకేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రపంచంల గతంలో అత్యధికమరణాలు మత విద్వేషాలతోనే!

## - వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



ప్రపంచంలో గతంలో అత్యధిక మరణాలు మత విద్వాషాలతోనే జరిగాయని మతసామరస్యాన్ని పెంపొందించడం ద్వారానే ప్రపంచంలో శాంతిని పెంపొందించగలమని జన చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి తెలిపారు.ప్రపంచంలో పలు దేశాలలో హింస జరుగుతున్నప్పటికీ భారతదేశంలో శాంతి పూరిత వాతావరణం నెలకొని ఉండటం మత సామరస్యానికి నిదర్శనం అని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి తెలిపారు. ప్రపంచ శాంతి దినోత్సవం సందర్భంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక జన చైతన్య వేదిక హాల్ లో ఈనెల 21వ తేదీ రాత్రి జరిగిన మత సామరస్య కార్యక్రమంలో వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రపంచాన శాంతి యొక్క ఆవశ్యకతను ప్రతి ఒక్కరు గుర్తించాలని కోరారు. శాంతి సంస్కృతిని పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు 40 కోట్ల మంది హిందూ ఇతరులు భారతదేశంలో ఉన్న లౌకుక రాజ్యాంగ కొనసాగటం మంచి పరిణామం ఉన్నారు. మతం అంటే అభిప్రాయమని, భిన్న మతాలు భిన్న అభిప్రాయాలకు సంకేతమని ఆధ్యాత్మికవేత్త పి చలపతిరావు తెలిపారు. ప్రజలు ఒకరి అభిప్రాయాలను మరొకరు గౌరవించుకుంటూ సామరస్యంగా జీవించాలని హితవు పలికారు. మహాభారత యుద్ధానంతరం భగవద్గీత ఆధారంగా శాంతిస్థాపన జరిగిందని వారు పేర్కొన్నారు. ప్రథమ సహస్రాబ్దిలో ఆదిశంకరులు ఉద్భవించి అఖండ భారతాన్ని స్థాపించగలిగా రన్నారు. ఆధునిక కాలంలో కూడా ఇదే జ్ఞానం ప్రపంచ దేశాల శాంతపూరిత వాతావరణానికి దోహదపడు తుందన్నారు. బ్రదర్ రాజన్న మాట్లాడుతూ ఈ ప్రపంచమంతా విభేదాల చేత, కక్షల చేత ఒకరంటే మరొకరికి పడకుండా చీకటి కోరల్లో చిక్కుకోగా ఏసుక్రీస్తు ఈ లోకమునకు వచ్చి ప్రేమ, క్షమా గుణ మార్గాలను చూపి సర్వలోకమునకు శాంతి కరమై యున్నాడని, ఈ లోకములో ఉన్న ప్రజలందరూ శాంతిని అనుసరించి జీవించాలని ప్రభువు తెలియజేశాడన్నారు. క్రీస్తు తనకు తాను కరిగిపోయి వెలుగును అందించారన్నారు. ఇస్లామీ ధార్మిక ప్రసంగీకులు మిర్జా గఫ్ఫార్ బేగ్ ప్రసంగిస్తూ ఇస్లాం అంటే శాంతి అని అర్థమని, నిజమైన ముస్లిం తన చేతల ద్వారా, వాక్కుల ద్వారా ఇతరులకు నష్టాన్ని కలిగించకుండా శాంతియుత జీవనాన్ని గడుపుతారని తెలిపారు. ధనార్ధన ధ్యేయంగా పనిచేయటం వలన అశాంతి పెరుగుతుందన్నారు. అన్ని మతాలలోనూ శాంతి దూతలు ప్రపంచ శాంతికై పాటుబడ్డారని పేర్కొన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని ప్రజలందరూ సామరస్యంతో మెలగాలని కోరారు. హుస్నా బి మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రజలు కట్టుబడి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానవత చైర్మన్ పావులూరి రమేష్, ప్రెసిడెంట్ కొమ్మాలపాటి శ్రీనివాసరావు, సెక్రెటరీ కె సతీష్, ట్రెజరర్ టీవీ సాయిరాం, ఎన్ సాంబశివ రావు, టి. ధనుంజయ రెడ్డి, సిహెచ్ శివాజీ, గురవ రెడ్డి, సుధాకర్, తిరుపతి రెడ్డి, శ్రీనివాస రెడ్డి, పద్మలత, ఉన్న సామ్రాజ్యం, చిన సుబ్బారావు, సదాశివ రావు, లక్ష్మీనారాయణ, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు స్టేషన్‌లో మీ ఫోన్‌తో వీడియోలు తీయొచ్చు : ఆర్టీఐ

**వినుకొండ, మేజర్ న్యూస్ :** అధికారిక రహస్యాల చట్టం 1923 ప్రకారం పోలీస్ స్టేషన్లలో వీడియోలు, ఫోటోలు తీయడం నేరం కాదని బాంబే హైకోర్టు తీర్పునిచ్చింది. కాబట్టి, చట్టబద్ధంగా చెప్పాలంటే, పోలీస్ స్టేషన్లలో పోలీసుల వీడియో రికార్డింగ్‌లను అనుమతించాల్సి ఉంటుంది. దేశంలో పౌరుల రక్షణ, సంఘంలో శాంతిభద్రతలను కాపాడటం కోసం పోలీసు వ్యవస్థ ఉంది. ప్రజల కోసం భారత ప్రభుత్వం తీసుకువచ్చిన వ్యవస్థల్లో ఇది ఒకటి. పోలీసులన్నా, పోలీసు వ్యవస్థలన్నా ఇప్పటికీ చాలా మందిలో భయం ఉంటుంది. ప్రజా రక్షకులు అనే పేరు మాత్రమే కానీ, ఇప్పటివరకు జరిగిన అనేక ఘటనల కారణంగా పోలీసులంటే ఒకరకమైన భయాన్ని ప్రజల్లో సృష్టించారు. ఇక పోలీసు స్టేషన్ అంటే పారిపోయే వారు చాలా మందే ఉన్నారు. ఏదైనా సమస్య వచ్చినా వెళ్లకుండా ఉండే పరిస్థితి కొన్ని ప్రాంతాల్లో కనిపిస్తుంది. అయితే, పోలీసులు స్టేషన్లు, పోలీసులు చట్టాలకు అతీతమైనవి కావనే విషయాలు అట్టడుగు ప్రజల్లోకి ఇంకా వెళ్లాల్సిన పరిస్థితులు ఉన్నాయి. పోలీసులు, పోలీసు వ్యవస్థ ప్రజల రక్షణ కోసమే అనే విషయం తెలియాలంటే ముందు సామాన్య ప్రజానీకానికి భారత చట్టాల గురించి కూడా కొన్ని విషయాలైనా తెలియాలి. అలా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం, పాలకులపై ఉంటుంది. పోలీసులు స్టేషన్ లోనే అక్కడకు వచ్చిన వారితో దురుసుగా ప్రవర్తించిన ఘటనలు ఇప్పటివరకు చాలా జరిగాయి. ఇలాంటి సమయంలో ఫోన్ లో ఫోటోలు, వీడియోలు తీస్తే బాధితులపైన కూడా కేసులు పెట్టిన సంఘటనలు కూడా ఉన్నాయి. అసలు పోలీసు స్టేషన్ లో ఫోటోలు, వీడియోలు తీసుకోవచ్చా? పోలీసులు దీనికి అనుమతి ఇస్తారా? ఇలా చేయడానికి చట్టబద్దత ఏమైనా కల్పించారా? వీడియోలు తీస్తే తిరిగి పోలీసులు కేసులు పెట్టవచ్చా? ఇలాంటి విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.

**అధికారిక రహస్యాల చట్టం 1923**

పోలీసులు, పోలీస్ స్టేషన్ లు అంటే భయపడవద్దని చాలా సార్లే పోలీసు ఉన్నతాధికారులు చెప్పారు. నిజమే పోలీసులకు భయపడాల్సిన అవసరం లేదు. చట్టం ముందు అందరూ సమానమే. పోలీసు స్టేషన్ లోనే ఫోటోలు, వీడియోలు తీసుకోవచ్చు. ఇది ఏలాంటి నేరమూ కాదు. ఇది మనం చెప్పుకుంటున్న విషయం కాదు.. కోర్టులు కూడా ఈ విషయాన్ని ప్రస్తావించాయి. దీని కోసం ప్రత్యేక చట్టం కూడా ఉంది. ఇప్పటికే ఇలాంటి కేసులపై కోర్టులు తీర్పులను ఇచ్చాయి. ఇప్పటికీ న్యాయవ్యవస్థ ఈ అంశంపై దృష్టి సారించింది. అధికారిక రహస్యాల చట్టం-1923 ప్రకారం పోలీసు స్టేషన్‌లలో ఫోటోలు, వీడియోలు తీయడం నేరం కాదని బాంబే హైకోర్టు తీర్పు ఇచ్చింది. కాబట్టి, చట్టపరంగా చెప్పాలంటే, పోలీసు స్టేషన్‌ల లోపల పోలీసుల వీడియో రికార్డింగ్‌లు అనుమతించాలి.

**పోలీసు సంభాషణలు కూడా రికార్డు చేయవచ్చా?**

అలాగే, పోలీస్ స్టేషన్‌లో సంభాషణలను రికార్డ్ కూడా చేయవచ్చు. అధికారిక రహస్యాల చట్టం ప్రకారం పోలీస్ స్టేషన్ 'నిషేధించబడిన ప్రదేశం' కాదు కాబట్టి, పోలీస్ స్టేషన్ లోపల వీడియో రికార్డింగ్ చట్టం ప్రకారం నేరం కాదు. అక్కడ పోలీసులతో మాట్లాడే సంభాషణలు కూడా రికార్డు చేయవచ్చు. కానీ, ఇది వారి డ్యూటీకి ఆటంకం కలిగించే విధంగా ఉండకూడదనే విషయాలు కూడా గుర్తించాలి.

**పోలీసులు గోప్యత హక్కును లేవనెత్తితే..**

ఇక్కడ పోలీసులు తమ గోప్యత హక్కును కూడా ప్రస్తావించవచ్చు. అంటే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 మనకు జీవించే హక్కు, స్వేచ్ఛను హామీ ఇస్తుంది. ఇందులో గోప్యత హక్కు కూడా ఉంది. ఇక్కడ గుర్తించాల్సిన అసలు విషయం ఏమిటంటే ఒక పోలీసు అధికారి గోప్యత హక్కును అనుభవిస్తున్నప్పటికీ, పబ్లిక్ సర్వెంట్‌గా విధుల్లో ఉన్నప్పుడు అతని చర్యలు అటువంటి హక్కు ద్వారా రక్షణ ఉండదు. కాబట్టి పోలీసు అధికారిని వీడియో రికార్డ్ చేయడం అనేది ఆర్టికల్ 21 ప్రకారం గోప్యత హక్కును ఉల్లంఘించినట్లు కాదు.

**పోలీసు స్టేషన్‌లో వీడియో- బాంబే హైకోర్టు సంచలన తీర్పు**

అధికారిక రహస్యాల చట్టం 1923) ప్రకారం పోలీస్ స్టేషన్ ను 'నిషేధిత ప్రదేశం'గా గుర్తించలేదు. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ 2018 లో రెండు పరస్పర సంబంధ వివాదాలను పరిష్కరించడానికి వార్ధాలో జరిగిన చర్చలను రహస్యంగా వీడియో తీసిన ఒక వ్యక్తిపై వార్ధాలో 'గూఢచర్యం' అనే క్రిమినల్ కేసును బాంబే హైకోర్టు కొట్టివేసింది. బాంబే హైకోర్టు నాగ్ పూర్ బెంచ్ తీర్పు ఇచ్చిన ఈ కేసు వివరాలు గమనిస్తే.. జస్టిస్ మనీష్ పీటాలే, జస్టిస్ వాల్మీకిల ధర్మాసనం తన తీర్పులో అధికారిక రహస్యాల చట్టం ప్రకారం నిషిద్ధ ప్రాంతాల జాబితాలో పోలీసు స్టేషన్ లేదని తెలిపింది. అందువల్ల అక్కడ వీడియోలు తీయడం నేరం కాదని పేర్కొంది.

పోలీసు స్టేషన్ లో వీడియో.. కోర్టులో నిలబడని పోలీసుల కేసు మహారాష్ట్రలోని వార్ధాకు చెందిన రవీంద్ర ఉపాధ్యాయకు, వారి ఎదురింటి వారికి ఘర్షణ చోటుచేసుకుంది. దీంతో వీరు పోలీసు స్టేషన్ కు చేరారు. ఇద్దరు ఒకరిపై ఒకరు కేసులు కూడా పెట్టుకున్నారు. అయితే, వారిద్దరినీ కూర్చోబెట్టి పోలీసు స్టేషన్ లో చర్చలు జరుపుతుండగా దాన్ని ఉపాధ్యాయ సెల్ ఫోన్లో చిత్రీకరించారు. దాంతో అధికారిక రహస్యాల చట్టం కింద ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో కేసు కోర్టుకు చేరగా సంచలన తీర్పు వచ్చింది. కేవలం గూఢచర్యాన్ని నిషేదించాలన్న ఉద్దేశంతో కొన్ని కార్యాలయాలను నిషిద్ధ ప్రాంతాలుగా ఈ చట్టం గుర్తించింది. కాబట్టి అక్కడ ఫొటోలు, వీడియోలు తీయడం నిషేధం. ఈ చట్టంలోని సెక్షన్ 2(8), సెక్షన్ 3లలో ఇందుకు సంబంధించిన వివరాలు ఉన్నాయి. కానీ, ఈ జాబితాలో పోలీసు స్టేషన్ లు లేవు. కాబట్టి అక్కడ వీడియోలు తీయడం నేరం కాదని కోర్టు తీర్పు ఇచ్చింది. కేసును కొట్టివేసింది.

**భారతీయ నాగరిక సురక్షా సంహిత ఏం చెబుతోంది?**

భారత న్యాయ వ్యవస్థలో కొత్తగా ప్రవేశపెట్టిన భారతీయ నాగరిక సురక్షా సంహిత ప్రకారం పోలీసు స్టేషన్లలో సోదాలు, స్వాధీనాలు జరుగుతున్నప్పుడు ఆ దృశ్యాలను మొబైల్ ఫోన్‌లో వీడియో తీయడం తప్పనిసరి. ఈ నిబంధన పోలీసు దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, వీడియో తీయడం కోసం అనుసరించాల్సిన ప్రామాణిక పద్ధతులు చట్టంలో స్పష్టంగా పేర్కొనలేదు. ఈ కొత్త చట్టం అమలులోకి వచ్చిన తర్వాత, సాక్షుల భద్రతను, వారి సహకారాన్ని దృష్టిలో ఉంచుకొని సాక్షుల రక్షణ పథకాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తప్పనిసరిగా అమలు చేయాల్సి ఉంటుంది.

# దేవ దేవుడితో ఆటలా? శిక్ష తప్పదు జగన్‌రెడ్డీ..

- శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలపడమా?
- వై.వీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డిని వెంటనే అరెస్టు చేయాలలి
- టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ డిమాండ్

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



"కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామివారి ఆనంద నిలయంలో గత ఐదేళ్లుగా ఎన్నో ఘోరమైన అపచారాలు చోటుచేసుకున్నాయి. ప్రపంచ దేశాల నుంచి వైకుంఠనాథుడి దర్శనార్థం వచ్చే భక్తులకు అందజేసే అతి పవిత్రమైన లడ్డూను సైతం వైసీపీ ప్రభుత్వం కల్తీ చేసింది. కమీషన్ల కక్కుర్తితో నాటి టీటీడీ ఛైర్మన్, ఈవో జంతువుల కళేబరాల నుంచి సేకరించిన కొవ్వు కలిపిన నెయ్యిని ప్రసాదాల తయారీకి వినియోగించడం ఘోరమైన అపరాధం. శ్రీవారికి భక్తితో ఎన్నో దశాబ్దాలుగా స్వచ్ఛమైన నెయ్యిని అందించే కర్నాటక మిల్క్ ఫెడరేషన్ సంస్థ వారు అందించే నందిని బ్రాండ్ ను కాదని ఎక్కడో ఉత్తరాధి రాష్ట్రాలైన యూపీ, ఢిల్లీ ప్రాంతాల నుంచి సేకరించాల్సిన అవసరం ఎందుకొచ్చింది? విచారణలో అన్ని విషయాలు బయటకొచ్చాయి. చేసిన తప్పుడు పనులను ఇంకా వైసీపీ నేతలు గుడ్డిగా సమర్థించుకోవడం దారుణం. ఇంతటి ఘోరానికి పాల్పడిన వై.వీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి." అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ డిమాండ్ చేశారు. జగన్ తన బంధువులు, సామాజికవర్గానికి చెందినవారు, సన్నిహితులకు తిరుమల కొండను అప్పగించారని వారి అవినీతి, అస్తవ్యస్త నిర్ణయాలతో తిరుమలను సర్వనాశనం చేశారని అన్నారు. లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగించారని నివేదిక బట్టబయలు కావడంతో వైసీపీ నేతలు ఇంకా బుకాయింపు మాటలు చెబుతున్నారని వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లడ్డూ నాణ్యత లోపించిందని, రుచి, వాసన బాగుండటం లేదని, రెండురోజులకే ప్రసాదం చెడిపోతుందనే అనేక సార్లు నాటి టీటీడీ పాలకులకు పిర్యాదు చేసినా కనీసం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. లడ్డూకు వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు ఎన్డీడిబి. కాఫ్ నివేదిక చెప్పింది. నెయ్యి స్వచ్ఛతకు సంబంధించి ఎస్ - విలువ 95.68 నుంచి 104.32 ఉండాలి కానీ అతి తక్కువగా 20.32 ఉంది. దీనికి వైసీపీ నేతలు సమాధానం చెబుతారు? ఆరోపణలు చేయడం అసత్యాలు, అబద్ధాలతో ఎదుటివారిపై బురద చల్లడం వైసీపీ నైజం. గతంలో శ్రీవారి పింక్ డైమండ్ చంద్రబాబు నాయుడు ఇంట్లో ఉందంటూ వైసీపీ నేతలు ఆరోపణలు చేశారు. గత ఐదేళ్లు ఆ పింక్ డైమండ్ ని ఎందుకు కనిపెట్టలేకపోయారు? చంద్రబాబునాయుడు 5 లక్షల కోట్ల అవినీతి చేశాడని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పుస్తకాలేసి వైసీపీ నేతలు ఊరూరు పంచారు కదా. మీరు అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఐదు రూపాయల అవినీతిని కూడా ఎందుకు నిరూపించలేకపోయారు? అని మోహనకృష్ణ నిలదీశారు. దేవుడితో ఆటలాడితే పుట్టగతులు ఉండవనే విషయాన్ని వైసీపీ నాయకులు ఇకనైనా తెలుసుకోవాలన్నారు.

## వలిమా వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** పట్టణంలోని సుబ్బయ్య తోట ముస్లిం షాదీఖానా నందు జరుగుతున్న షేక్ మహబూబ్ గౌసి యా కనిష్ట పుత్రుడి వలిమా వేడుకలో ఆదివారం పాల్గొని నూతన వధూవరులు షేక్ ఇమ్రాన్ - సబిహాలను ఆశీర్వదించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్, ఆయన వెంట షేక్ అలీబక్షు తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి టెన్నిస్ పోటీల్లో విజేతగా నిలిచిన తెనాలి వాసి



**తెనాలి టౌన్ న్యూస్:** ఏపీడీపీసీఎల్ డిపార్ట్మెంట్ రాష్ట్రస్థాయి టెన్నిస్ పోటీల్లో, ది తెనాలి అఫీషియల్ క్లబ్ కి చెందిన, ఏపీడీపీసీఎల్ ఉద్యోగి అయిన కొమరవల్లి మహేష్ విజేతగా నిలిచారు. నెల్లూరు అఫీషియల్ క్లబ్ లో జరిగిన రాష్ట్రస్థాయి టెన్నిస్ పోటీల్లో టీం ఈవెంట్లో, వ్యక్తిగత సింగిల్స్ మరియు డబుల్స్ లో విజేతగా నిలవడం, తెనాలి అఫీషియల్ క్లబ్ కి గర్వ కారణం అని పలువురు క్లబ్ సభ్యులు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో కూడా మహేష్ ఇదే విధమైన స్ఫూర్తిని కొనసాగించాలని కోరుకుంటున్నామన్నారు.

## పెదపాలెం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం





**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య అన్నారు .కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భముగా ఆదివారం దుగ్గిరాల మండలంలోని పెదపాలెం గ్రామంలో ఎంపీడీవో పి .శ్రీనివాసరావు అధ్యక్షతన ఇది మంచి ప్రభుత్వం ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి ఎంపీపీ. షేక్ జబీన్, సర్పంచ్ పాటిబండ్ల కృష్ణ ప్రసాద్, ఎంపిటిసి పి. సాయి కృష్ణ, గూడూరు వెంకటరావు, జయలక్ష్మి ముమ్మిడి సత్యనారాయణ లు. పాల్గొనగా 100 రోజుల్లో ప్రభుత్వం అమలు చేసిన హామీలు గురించి ప్రజలకు వివరించారు . తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే 4000 రూపాయలకు పెన్షన్ ను పెంచి ప్రజల మన్ననలను పొందుతున్నదన్నారు .ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుచేసి ప్రజల ఆస్తులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రక్షణ కల్పించారన్నారు .ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు చెల్లింపు కార్యక్రమం చేపట్టారన్నారు. వరదలకు గురైన విజయవాడను 10 రోజులపాటు కంటికి రెప్పలా కాపాడారన్నారు .నిరుద్యోగ యువతీ యువకులకు 16,437 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మెగా డిఎస్సి ని ప్రకటించడం జరిగిందన్నారు. పేదల ఆకలి తీర్చడానికి అన్న క్యాంటీన్ నుప్రారంభించినట్లు నందం అబద్దయ్య అన్నారు. వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిర్వీర్యం చేసిందని అబద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల మండల ఇన్చార్జి ఎంపీపీ షేక్ .జబీన్ మాట్లాడుతూ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గాన్ని దేశంలో.నే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. నారా లోకేష్. చొరవతో దుగ్గిరాల మండలంలోని కాలవల్లో పేరుకుపోయిన పూడిక తీత పనులు ,రోడ్లకు మరమ్మత్తులు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అన్నారు. జనసేన మండల పార్టీ అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామపంచాయతీలకు 14 52 కోట్లు మంజూరు చేసి పంచాయతీలకు.కూ టమి ప్రభుత్వం ప్రాణం పోసిందన్నారు .ఎవరు ఇవ్వని విధంగా పవన్ కళ్యాణ్ వరద బాధితులకు సాయం చేశారని అన్నారు .గత ఐదేళ్ల పాలనలో కనీసం వీధి దీపాలు వేయించుకునే పరిస్థితి కూడా గ్రామాల్లో లేని , పరిస్థితుల లోరాష్ట్రంలో వరదల కారణంగా దెబ్బతిన్న 400 గ్రామపంచాయతీలకు ఒక్కొక్క పంచాయతీకి లక్ష రూపాయలు చొప్పున మొత్తం నాలుగు కోట్ల రూపాయల విరాళాన్ని అందజేసిన ఘనత పవన్ కళ్యాణ్ కి దక్కుతుంద.నీ శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకులు ముమ్మడి సత్యనారాయణ ,గ్రామ సర్పంచ్ పాటిబండ్ల కృష్ణ ప్రసాద్ , సీనియర్ టిడిపి నాయకులు గూడూరు వెంకటరావు. ఎంపీటీసీ పుతుం బాక సత్యసాయి కృష్ణ , యే ళ్ల జయలక్ష్మి పలువురు ఎంపీటీసీలు ,సర్పంచులు ,టిడిపి ,జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రఘురామకృష్ణం రాజు పై చర్యలు తీసుకోవాలి: డిఎస్పీకి ఫిర్యాదు

**తెనాలి టౌన్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్ర పఠాన్ని అవమానించిన ఉండిఎమ్మెల్యే రఘురామకృష్ణరాజుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసునమోదుచేయాలని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెంటనే ఆయననుటీడీపీ నుంచి సస్పెండ్ చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. రఘురామకృష్ణంరాజు అంబేద్కర్ ఫ్లెక్సీని తొలగించడం క్షమించరానినేరమన్నారు. మొదటి నుంచి రఘురామదళితులపై అక్కసు వెళ్లగక్కుతున్నారని అన్నారు. దేశంమొత్తంగౌరవించే అంబేద్కర్ను ఆయన అవమానించడం దారుణమన్నారు. ఆయనపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం చూపుతానని, రాగద్వేషాలకు అతీతం గా ఉంటానని, ప్రజలతో శాంతి సమాధానాలతో ఉంటానని రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన, శాసనం ద్వారా ఎన్నుకోబడిన శాసనసభ్యుడే ఇలాంటి రెచ్చగొట్టే పనులు చేయడం హేయమైన చర్యగా గుర్తించి ప్రభుత్వం వెంటనే రఘురామకృష్ణం రాజు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో కారుమంచి సునీల్ సందీప్, తెనాలి పట్టణ, బిఎస్పి పార్టీ



నాయకులు బోనిగల ప్రదీప్,మాల మహానాడు జిల్లా అధ్యక్షులు. గడ్డేటి సుందర్, సునీల్ కుమార్, గాలి వెంకట్,పిల్లి తిమోతి ,బొడ్డు డేవిడ్ ,అరిగప్రసాద్, పిల్లి దాసు, పిల్లి రాజేష్, సముద్రాల కన్నా ,వంపుగళ్ళ సురేష్,గోవా తోటి మనోజ్, వాసు, మల్ల వేణు, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులను ఆదుకున్న కస్టమ్స్, జీఎస్టీ అధికారులు

### 12 లక్షల విలువైన నాలుగు లారీల వస్తు సామాగ్రి పంపిణీ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** వరద ప్రభావిత ప్రాంతాల్లో రెండు రోజులు పాటు నిరంతర సేవలుఅందించి,ముంపు నుండి బాధితులను కాపాడినకస్టమ్స్,జి.ఎస్.టిఅధికారులుఇప్పుడు అదే బాధితులకు అండగా నిలుస్తూ, సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. కేంద్ర కస్టమ్స్, జి.ఎస్.టి కమిషనర్ సాధునరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆశాఖ అధికారులు ఆదివారం విజయవాడలోని పలు ముంపు ప్రాంతాలలోని బాధితులకు నాలుగు లారీల సరుకును వస్తు, వస్త్రరూపేణాఅందచేసారు.ఆటోనగర్ కస్టమ్స్ రాష్ట్ర కార్యాలయం వద్ద రిలీఫ్ కిట్లతో కూడిన నాలుగు వాహనాలకు కస్టమ్స్, జీఎస్టీ కమిషనర్ సాధు నరసింహారెడ్డిఆదివారం జెండా ఊపి,ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ వరద బాధితులకు సాయం అందించేందుకు ' బాక్స్ ఆఫ్ కైండ్ నెస్ ' అనే కార్యక్రమం ద్వారా ఎనిమిది రోజుల పాటు ఎ.పి లోని పలు కస్టమ్స్, జీఎస్టీ శాఖా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయ శిబిరాల ద్వారా ఎన్నోనో విలువైన వస్తు సామాగ్రి, నిత్యావసర సరుకులు, పలు రకాల వస్త్రాలుసేకరించామన్నారు. ఈ సేవలో బాధితుల కోసం పన్నెండు లక్షల విలువైన, పద్నాలుగు వందల రిలీఫ్ కిట్ లు రూపొందించబడ్డాయని, వీటిని విజయవాడలోని కండ్రిక, వైయస్ఆర్ కాలనీ, వాంబే కాలనీ, రాజ్ నగర ప్రాంతాలలో ని పేద కుటుంబాలకు అందచేస్తున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాలను తమ సిబ్బంది ద్వారా ముందుగానే గుర్తించి, వారికి ముందుగా టోకెన్లు ఇవ్వడం వల్ల పంపిణీ సజావుగా జరుగుతుందన్నారు. స్వచ్ఛా భారత్ మిషన్ పదవ వార్షికోత్సవం లో ముంపు బాధితులకు స్వచ్ఛతమైన సేవలందించగలిగే తమ లక్ష్యం నెరవేరిందన్నారు. బాధితులకు సాయం అందించేందుకు తమ ఉద్యోగులు చేయూతనివ్వడం అభినందనీయమన్నారు. వస్తు పంపిణీ కార్యక్రమంలో ఐ ఆర్ ఎస్ అధికారులు కాకర్ల ప్రశాంత్ కుమార్, బి.లక్ష్మినారాయణ, బి.రవికుమార్, ఎం.నాగరాజు, జి.సీతారామరాజు జీఎస్టీ సూపరింటెండెంట్లు గాదె శ్రీనివాసరెడ్డి, ఈశ్వర్, చిట్టే వేంకటేశ్వరరావు, శ్రీకాంత్, సురేష్, కాకర్ల , శాఖమూరి,ప్రశాంత్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రకృతి పరిరక్షణకై పరిశుభ్రతకు ప్రతిఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలి

### ఎన్.సి.సి గ్రూపు హెడ్ క్వార్టర్స్ గుంటూరు గ్రూప్ కమాండర్ కల్నల్ ఎస్.ఎం చంద్రశేఖర్




**గుంటూరు, మేజర్ న్యూస్ :** పరిశుభ్రమైన భారతదేశాన్ని రూపొందించేందుకు పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి ఒక్కరు పని చేయాలని ఎన్.సి.సి గ్రూపు హెడ్ క్వార్టర్స్ గుంటూరు గ్రూప్ కమాండర్ కల్నల్ ఎస్.ఎం చంద్రశేఖర్, 25 ఆంధ్ర బెటాలియన్ ఎన్.సి.సి. కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సిఎస్ సిద్దు అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం స్థానిక కృష్ణ నగర్ లోని 25 ఆంధ్ర బెటాలియన్ కార్యాలయం నుండి గుంటూరు నగరంలోని వివిధ కాలేజీలకు సంబంధించిన 25 ఆంధ్ర బెటాలియన్ ఎన్.సి.సి క్యాడేట్స్ తో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రూప్ కమాండర్ కల్నల్ ఎస్.ఎం చంద్రశేఖర్, 25 ఆంధ్ర బెటాలియన్ ఎన్.సి.సి. కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సిఎస్ సిద్దు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ముఖ్యంగా పాఠశాలలు, రైల్వే స్టేషన్ లు, బస్టాండ్ సెంటర్ లు ప్రభుత్వ కార్యాలయాల వద్ద పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. రాబోయే భవిష్యత్తు తరాలకు మంచి ప్రకృతిని ఇవ్వాలని, మంచి సమాజం నిర్మిద్దామని ఆయన సూచించారు. భారత దేశాన్ని పచ్చగా చేయడానికి ప్రధానమంత్రి మోడీ ప్రారంభించిన స్వచ్ఛ భారత్ మిషన్ 2026 సంవత్సరం వరకు కొనసాగుతుందన్నారు. ప్లాస్టిక్ వస్తువులు భూమిలో కలవడానికి 400 సంవత్సరాలు సమయం పడుతుందనే విషయాన్ని ప్రజలు గుర్తించాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని క్రమేపి పూర్తిగా తగ్గించాలన్నారు. పర్యావరణానికి హాని కలిగించే వాటిని ప్రతి ఒక్కరు గుర్తించి, వాటి వినియోగం మానాలని ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వస్తువుల వినియోగం మనుషులకు ఎంతో నష్టం కలిగిస్తుందన్నారు. క్యాన్సర్ వ్యాధికి కారకాలుగా మారుతాయన్నారు. ప్రజల ఆయుష్షు పెరగాలంటే ప్రకృతి సహకరించేలా పర్యావరణం పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ముఖ్యంగా ప్రకృతిని ప్రేమిస్తే ప్రకృతి ప్రజలను ప్రేమిస్తుందని ప్రకృతికి విఘాతం కలిగిస్తే ప్రకృతి ఉగ్రరూపానికి మానవుడు తట్టుకునే పరిస్థితి ఉండదు అన్నారు. ప్రతి ఒక్కరు కూడా ప్రకృతిని పరిరక్షిస్తూ పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 25 ఆంధ్ర బెటాలియన్ లెఫ్టినెంట్ కల్నల్ దీపక్ కుమార్ శర్మ, ఎన్.సి.సి గ్రూపు హెడ్ క్వార్టర్స్ లెఫ్టినెంట్ కల్నల్ మనోజ్ కుమార్, లెఫ్టినెంట్ కల్నల్ దీపక్ సింగ్.పి, 25 ఆంధ్ర బెటాలియన్ సుబేదార్ మేజర్ విజయ్ మోహితే, మరియు పి.ఐ స్టాఫ్ (ఆర్మీ సిబ్బంది) తదితరులు పాల్గొన్నారు.